సర్దార్ పాపన్న విగ్రహానికి భూమిపూజ



నాగారం : మండలంలోని మాచిరెడ్డిపల్లె గ్రామంలో గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శనివారం బహుజన విప్లవవీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి భూమిపూజ నిర్వహించారు. ఈసందర్భంగా గౌడ కులస్తులు మాట్లాడుతూ 370 ఏండ్ల కిందటే బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారాన్ని తీసుకొచ్చిన గొప్ప మహనీయుడు సర్దార్ సర్వాయిపాపన్న అన్నారు.ఆయన త్యాగాలను వెలకట్టలేమన్నారు.ఈ కార్యక్రమములో నాతి ఏకస్వామిగౌడ్, అంబటి మధు, మాదాముత్యాలు, ఆకులమల్లయ్య, సోమరాజు, రాజు, గౌడ కులస్తులు,గీత కార్మికులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
ఆదివారం 29 జనవరి 2023

విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ కనబర్చాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ప్రతిభ కనబర్చాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని అన్నా మెమోరియల్, అన్నా ఇన్నోవేటివ్ పాఠశాలలో 20వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు సందడిగా సాగి హాజరైన వారిని ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానంచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. విద్య ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పంతంగి సర్పంచ్ బాతరాజు సత్యం, పాఠశాల చైర్మన్ ఫాదర్ జి.చిన్నపురెడ్డి, ఫాదర్ రాజిరెడ్డి, సిస్టర్ శౌరి, ప్రిన్సిపాల్ సునీత, రాణిమేరి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మెట్ల బావి సుందరీకరణ పనులను వేగవంతంచేయాలి

- పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ దీపక్‌తివారి

నవతెలంగాణ -భువనగిరి



రాయగిరి వెంకటేశ్వర దేవాలయ మెట్ల బావి సుందరీకరణ పనులు, లైటింగ్, ప్లాంటేషన్ మూడు రోజులలో పూర్తి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డిని ఆదేశించారు. శనివారం ఆయన రాయగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయం మెట్ల బావి పనులను పరిశీలించారు. 15 రోజులుగా నడుస్తున్న పూడికతీత పనులు రేపటిలోగా పూర్తి అవుతాయని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఫిబ్రవరి 5 నుండి నిర్వహించబోయే వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా పారిశుధ్య పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్య, తదితరులు ఉన్నారు.

పాఠశాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

మన ఊరు- మనబడి కార్యక్రమంలో మోడల్ పాఠశాలగా ఎంపికైన పట్టణంలోని గాంధీనగర్ ప్రాథమికోన్నత పాఠశాలను శనివారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ సందర్శించి చేపట్టిన పనులను పరిశీలించారు. విద్యుత్ పనులు, టాయిలెట్స్, కిచెన్ షెడ్, రీడింగ్ కార్నర్, డిజిటల్ క్లాస్ రూమ్, గ్రౌండ్, మేజర్ మైనర్ రిపేర్లు, పెయింటింగ్ పనులను పరిశీలించారు. అదనంగా పాఠశాలకు కావాల్సిన సుందరీకరణ పనులను చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డికి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, సెక్టోరియల్ అధికారి ఆండాళు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ ఉన్నారు.



అంశాల స్వామి మృతి తీరనిలోటు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామానికి చెందిన ఫ్లోరోసిస్ ఉద్యమకారుడు అంశాల స్వామి మృతి తీరనిలోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం ఉదయం తన ట్రై సైకిల్‌పై నుండి ప్రమాదవశాత్తు జారిపడి తలకు తీవ్ర గాయాలు కావడంతో అంశాల స్వామి మృతి చెందారు. విషయం తెలుసుకున్న సుధాకర్‌రెడ్డి ఆయన స్వగ్రామానికి వెళ్లి స్వామి పార్థివ దేహనికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల నర్సిరెడ్డి, మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, నాంపల్లి మండల కార్యదర్శి చంద్రమౌళి, శివన్నగూడ గ్రామ కార్యదర్శి మైల సత్తయ్య, సుప్పరి హనుమంతు, గుణగోని చిన్న మారయ్య కృష్ణ, మండల కమిటీ సభ్యులు కొట్టం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



రూ.5 లక్షల రుణం మంజూరు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూర్

సొంత ఇంటి స్థలం ఉన్న నిరుపేదలందరికీ 5 లక్షల రూపాయలు రుణం మంజూరు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శనివారం గట్టుప్పల మండల కమిటీ సమావేశం చాపల మారయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మునుగోడు ఉప ఎన్నికల ముందు సొంత ఇంటి స్థలం ఉన్నవారికి రుణం మంజూరు చేస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలన్నారు. రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. భూమిలేని నిరుపేదలందరికీ, ఇండ్లు కట్టుకోవడానికి రుణం మంజూరు చేయాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులను విస్మరిస్తున్నారని, కౌలు రైతులను ప్రభుత్వం గుర్తించి వారికి గుర్తింపు కార్డులు, రుణమాఫీ, బ్యాంకు రుణాలు, రైతుబంధు లాంటి రైతులకు ఇచ్చే సంక్షేమ పథకాలను వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాన్నారు. ఫిబ్రవరి 3న మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఫిబ్రవరి 9న ఇంద్ర పార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, కర్నాటి సుధాకర్, కుక్కునూరు నాగేష్, దోటి శేఖర్, పడసబోయిన యాదగిరి, ఎస్‌కే. రిజ్వానా, వల్లూరి శ్రీశైలం, అచ్చిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విద్యకు పెద్దపీట ప్రభుత్వం పెద్దపీట

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

నవతెలంగాణ -ఆలేరుటౌన్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యకు పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు.శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను,రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. ప్రతి విద్యాలయంలోనూ మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపడుతుందనానరు. కళాశాల, అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలను అందిస్తానని అన్నారు. ఆమె వెంటు కళాశాల ప్రిన్సిపల్ వెంకటేష్, అధ్యాపక బృందం తదితరులు ఉన్నారు.

మహిళ హత్య కేసు చేధించిన పోలీసులు

- చివ్వెంల మండలం దురాజ్‌పల్లి వద్ద మహిళ హత్య,
- నిందితున్ని పట్టించిన పచ్చబొట్టు
- నిందితున్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు

నవతెలంగాణ-సూర్యాపేట



గతేడాది నవంబర్ నెలలో చివ్వెంల మండలం దురాజ్‌పల్లి వద్ద గుర్తు తెలియని మహిళను హత్య చేసి తగలబెట్టిన కేసును సూర్యాపేట పోలీసులు చేధించారు.మహిళ ఒంటిపై ఉన్న పచ్చబొట్టు ఆధారంగా సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం ఆధ్వర్యంలో రెండు బృందాలుగా ఏర్పడి మహిళను గుర్తించి హత్య చేసిన నిందితున్ని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. శనివారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రాజేంద్రప్రసాద్ కేసు వివరాలను వెల్లడించారు.ఆత్మకూర్(ఎస్) మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన సామ జయమ్మ (60) భర్తతో గొడవ పడి సూర్యాపేటలో తన పిల్లలతో కలిసి నివాసముంటున్నది. ఈ క్రమంలో సూర్యాపేటకు చెందిన ఆర్టీసీలో కాంట్రాక్టు బేసిక్ డ్రైవర్‌గా పని చేస్తున్న కొరిపెల్లి సైదులుతో పరిచయం ఏర్పడింది.కొద్దిరోజుల కింద కొంత డబ్బు అవసరం ఉండగా జయమ్మ వద్ద రూ.90వేలు నెలలో తిరిగి ఇస్తానని తీసుకున్నాడు.నిర్ణీత గడువు లోపు తీసుకున్న డబ్బు ఇవ్వకపోవడంతో జయమ్మతో సైదులు గొడవ పెట్టుకున్నాడు.ఈ నేపథ్యంలో జయమ్మను ఎలాగైనా చంపాలని నిర్ణయించుకొని ఆమెను దూరజ్‌పల్లి వద్ద శివారుకు తీసుకెళ్లాడు.సమీపంలోని మోడల్‌స్కూల్ వెనక ఇద్దరు కలిసి మద్యం సేవించారు.డబ్బుల విషయంలో మాటమాట పెరిగి ఆమెను చీర బిగించి హత్య చేశాడు.అనంతరం మృతదేహంపై పెట్రోల్ పోసి నిప్పంటించి వెళ్లిపోయాడు.తన తల్లి మృతదేహంపై పచ్చబొట్టు గుర్తు పట్టిన మృతురాలి కొడుకు జనార్దన్‌రెడ్డి పోలీస్‌స్టేషన్‌లో వివరాలు తెలపడంతో జయమ్మ పరిచయాల ఆధారంగా సైదులును అదుపులోకి తీసుకొని విచారించగా హత్య చేసినట్టుగా అంగీకరించాడు.ఈ సమావేశంలో సూర్యాపేట రూరల్ సీఐ సోమ్‌నారాయణసింగ్, తుంగతుర్తి సీఐ నాగార్జున, చివ్వెంల ఎస్సై విష్ణుమూర్తి, పెన్‌పహాడ్ ఎస్సై శ్రీకాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన పోస్టల్ వడ్డీరేట్లను సద్వినియోగం చేసుకోవాలి

- సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ సందీప్

నవతెలంగాణ-కోదాడరూరల్

దేశవ్యాప్తంగా ఈ ఏడాది తపాలాశాఖలో అన్ని పోస్టల్ పథకాలకు వడ్డీరేట్లు భారీగా పెరిగాయని,ఆ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టర్ హుజూర్‌నగర్ సబ్‌డివిజన్ ఇన్‌స్పెక్టర్ జి.సందీప్ కోరారు.శనివారం అనంతగిరి మండలం వెంకట్రామాపురం గ్రామంలో బ్రాంచి పోస్టల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి మాట్లాడారు.భారత ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని వినియోగించుకోవడంతో పాటు పొదుపు పథకాల్లో భాగస్వాములు కావాలని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ప్రతి మూడు నెలలకోసారి వడ్డీరేట్లను సవరిస్తుందన్నారు.ఇందులో భాగంగా జనవరి 1,2023 నుండి పోస్టాఫీస్ వడ్డీరేట్లు భారీగా పెంచిందన్నారు.వాటికి సంబంధించిన వివిధ పథకాల వడ్డీరేట్ల వివరాలు వెల్లడించారు.పెరిగిన వడ్డీ రేట్లు ప్రజలకు తెలిపేందుకు ఈనెల శనివారం, ఆదివారం, డివిజన్ వ్యాప్తంగా అన్ని పోస్టాఫీసుల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఓ సతీష్, బీపీఎం శ్రీకాంత్, ఏబీపీఎం బాలాజీ పాల్గొన్నారు.

ఫ్లోరోసిస్ బాధితుడు అంశాల స్వామి ఇకలేరు

- అనేక ఏండ్లు ఫ్లోరైడ్‌పై పోరాటం
- వారణాసిలో ఎంపీగా, నాంపల్లిలో జెడ్పీటీసీగా పోటీ
- ఇటీవలే కేటీఆర్‌తో భోజనం చేసిన స్వామి
- మృతి పట్ల యువజన సంఘాలు సంతాపం
- సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దిగ్భ్రాంతి

నవతెలంగాణ-నల్లగొండ



అంశాల స్వామి... ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఈ పేరు తెలియని వారు ఉండరు. చిన్నతనంలోనే ఫ్లోరోసిస్ బారినపడిన ఆయన ఫ్లోరైడ్ రక్కసిని తరమికొట్టాలనే కసితో పని చేస్తూ వచ్చాడు. ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి ఉద్యమ నాయకుడు ఏండ్ల తరబడి అనేక అంశాలపై పోరాడుతున్నాడు. జిల్లాలో ఫ్లోరైడ్ బాధితుల తరపున తన గళం గట్టిగా వినిపించిన అంశాల స్వామి బండిమీది నుండి పడడం, అనారోగ్యంతో శనివారం ఉదయం మృతి చెందారు. స్వామికి ముగ్గురు చెల్లెళ్లు, అమ్మానాన్న ఉన్నారు. తండ్రి సత్యనారాయణకు ఐదేండ్ల కిందట పక్షవాతం



వచ్చింది. తల్లి వెంకటమ్మకు గత 20 సంవత్సరాల నుండి తీవ్ర నరాల బాధతో బాధపడుతూ ఎటు కదిల లేక జీవత్సంలా ఉంది. ఒక చెల్లి ఫ్లోరిసిస్‌తో బాధపడుతూ మృతి చెందగా మరో చెల్లి అనారోగ్యంతో మృతి చెందింది. అంశాల స్వామిది మునుగోడు నియోజకవర్గంలోని శివన్నగూడెం గ్రామం. ఫ్లోరైడ్ బారిన పడిన ఆయన ఎక్కడా తన ఆత్మవిశ్వాసం కోల్పోలేదు. బాధితుడిగానే కాదు తనలాంటి సమస్యతో బాధపడుతున్న వారి తరపున గట్టిగా పోరాడారు. ఫ్లోరైడ్ రక్కసి పోరాటంలో భాగంగా జలసాధన సమితిని స్థాపించిన దుశ్చర్ల సత్యనారాయణ, ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి కన్వీనర్ కంచుకట్ల సుభాష్ అప్పట్లోనే ఫ్లోరైడ్ బాధితులను ఢిల్లీకి తీసుకెళ్లారు. స్వయంగా నాటి ప్రధాని వాజ్ పేయ్ టేబుల్‌పై అంశాల స్వామి కూర్చొబెటి సమస్యను వివరించారు. వరుసగా ఢిల్లీలో ఐదుగురు ప్రధాన మంత్రులను కలిసి బాధితుల గోడును వివరించారు.

గతేడాదే ఫ్లోరైడ్ బాధితుడు అంశాల స్వామి సొంత ఇంటికల నెరవేరింది. మంత్రి కేటీఆర్ సాయంతో ఇంటిని పూర్తి చేశాడు. దీనితోపాటు హెయిర్ కటింగ్ షాపును ఏర్పాటు చేయించారు. గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరుకాని కేటీఆర్.. మునుగోడు ఉపఎన్నిక సందర్భంలో స్వామి ఇంటికి వెళ్లారు. స్వయంగా స్వామి యోగక్షేమాలు, ఇంటి నిర్మాణం గురించి ఆరా తీశారు. నూతన గృహంలో స్వామితో పాటు భోజనం చేశారు. స్వామి కుటుంబానికి భవిష్యత్తులోనూ అండగా ఉంటానని భరోసా కల్పించిన సంగతి తెలిసిందే.

ఇక అంశాల స్వామి మృతిపట్ల ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి కన్వీనర్ కంచుకట్ల సుభాష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎన్నో పోరాటాల్లో చురుకుగా పాల్గొన్న స్వామిని కోల్పోవటం బాధాకరమని చెప్పారు. స్వామి మృతి పట్ల స్థానిక నేతలు, యువజన సంఘాలు సంతాపం వ్యక్తం చేశారు.

అనేక ఏండ్లు ఫ్లోరైడ్‌పై పోరాటం

అంశాల స్వామి నల్లగొండ జిల్లాలో ఫ్లోరోసిస్ రాక్షసికి బలైన స్వామి తన ఐదేండ్ల వయస్సు నుంచే జలసాధన సమితి వారు పోరాటాలనికి తీసుకెళ్లారు. అప్పటి నుంచి జరిగిన పోరాటంలో నల్లగొండ జిల్లాకు మిషన్ భగీరథ నీళు అదే విధంగా శివన్నగూడెం ప్రాజెక్టు సాధనలో అంశాల స్వామి కీలక భూమికి పోషించాడు. అంశాల స్వామి అకాల మరణం యావత్ నల్లగొండ జిల్లా ప్రజలను ద్విగ్భాంతికి గురిచేసింది.

అంశల స్వామి అనేక ఏండ్ల నుండి నల్లగొండ జిల్లాలో ఫ్లోరోసిస్ సమస్యపై సుదీర్ఘ పోరాటం చేసి అయిదుగురు ప్రధాన మంత్రులైన అటల్ బీహార్ వాజ్పేయి, పీవీ నరసింహారావు, దేవ గౌడ, చంద్రశేఖర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, వైఎస్. రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, గవర్నర్లు కేఎల్.నరసింహలను కలిశారు. అదే విధంగా నల్లగొండ జిల్లా నుండి ఏసియా సోషల్ పురం మీటింగ్‌కు పాదయాత్ర ద్వారా గ్రామ గ్రామాన అనేక అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. యాక్షన్ ఎయిడ్ ఇండియా ఆధ్వర్యంలో అనేక పోరాటాలలో అంశాల స్వామి కీలక భూమిక పోషించారు. నల్లగొండ జిల్లాలో నాలాగా ఏ ఒక్క ఫ్లోరోసిస్ బాధితుడు పుట్టకూడదని దృఢమైన సంకల్పంతో పోరాటం చేసిన అంశాల స్వామి ఈ ఫ్లోరోసిస్ సమస్యను ప్రపంచ స్థాయి వేదికలలో చర్చించే విధంగా చేసిన గొప్ప వ్యక్తి. బొంబాయిలో జరిగిన వరల్డ్ సోషల్ ఫోరం మీటింగ్ కూడా అంశాల స్వామి పాల్గొని మెగాసేసే అవార్డు గ్రహీత రాజేంద్ర సింగ్ లాంటి వ్యక్తులను కలిసి సమస్యను వివరించారు. అంశాల స్వామి అనగానే ఫ్లోరోసిస్ సమస్య తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించడానికి ప్రధానమైనది. అందులో అంశాల స్వామి కూడా కీలక భూమిక పోషించారు. శివన్నగూడెం ప్రాజెక్టు సాధన గురించి



అంశాల స్వామి ఎనలేని కృషి చేశారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత నాటి ఉద్యమ నాయకుడు ప్రస్తుత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు శంకుస్థాపన రోజు కూడా అంశాల స్వామి పాల్గొనడం జరిగింది. సుదీర్ఘ ఉద్యమ పోరాటంలో అంశాల స్వామి ఎనలేని కృషి చేశారు. అంశల స్వామి నాంపల్లి జెడ్పీటీసీగా, వారణాసిలో ఎంపీగా పోటీ చేశారు. అంశల స్వామి డిమాండ్ నల్లగొండ జిల్లాకు రక్షిత మంచినీళ్లు ఇవ్వాలి, అదేవిధంగా వికలాంగులకు ఐదు వేల నుంచి పది వేల రూపాయలు పించనియాలని, ఫ్లోరోసిస్ వికలాంగుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఎప్పుడూ మాట్లాడుతుండేవారు.

పుట్టుకతోనే పోరాట పటిమ కలిగిన వ్యక్తి స్వామి శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి నాయకుడు, పుట్టుకతోనే పోరాట పటిమ కలిగిన వ్యక్తి అంశాల స్వామి మృతి చాలా దిగ్భ్రాంతికి గురిచేసింది. పుట్టుకతోనే ఫ్లోరోసిస్ భారిన పడినా, మనోధైర్యంతో మిగిలిన బాధితుల పక్షాన పోరాడిన నేత అంశాల స్వామి. ఫ్లోరోసిస్ కారణంగా అతనిలాగా భావితరాల వారు ఫ్లోరోసిస్ వ్యాధి బారినపడకుండా ఉండాలని పోరాడిన వ్యక్తి అంశాల స్వామీ. అంశాల స్వామి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం కలిగించాలి.

కేవీకేను సందర్శించిన ఎస్ఆర్ కళాశాల విద్యార్థులు

నవతెలంగాణ-గరిడేపల్లి

సూర్యాపేటకి పట్టణంలోని ఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థుల బృందం శనివారం ఆధునిక వ్యవసాయంపై అవగాహన పొందడానికి మండలపరిధిలోని గడ్డిపల్లి కేవీకేను సందర్శించినట్లు శాస్త్రవేత్త అరిగెల కిరణ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో చదువుకొన్న అంశాలను క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా చూడడం ద్వారా విద్యార్థులు సులభంగా అర్థం చేసుకుంటారన్నారు.భవిష్యత్‌లో వ్యవసాయంపై అసక్తి పొందగలరన్నారు.పర్యటనలో భాగంగా విద్యార్థుల బృందానికి, భూసార పరీక్షాకేంద్రం, జీవనఎరువుల ఉత్పత్తి విభాగం, అజోల్లా సాగు, మిశ్రమ చేపలపెంపకం, వర్మీ కంపోస్ట్, వర్మీవాష్, ప్రోట్రేలలో కూరగాయల పెంపు, పూలనారు, మొక్కలపెంపకం, పట్టుపురుగల పెంపకం, పుట్టగొడుగులపెంపకం, వరిసాగు మొదలగు క్షేత్రాల గురించి కేవీకే శాస్త్రవేత్తలు ఏ.కిరణ్, డి.ఆదర్శ్, ఎన్.సుగంధి, అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు కేరాకేష్, 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులకు ఉచితంగా విద్య,వైద్యం అందించాలి



నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

వ్యవసాయకార్మికులకు ఉచితంగా విద్య వైద్యం అందించాలని తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మట్టిపెల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం మండలపరిధిలోని ఏపూరు గ్రామంలో తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.గ్రామీణ ప్రాంతంలో 60 శాతం పైగా వ్యవసాయంపై ఆధారపడి వ్యవసాయ కార్మికులు జీవిస్తున్నారన్నారు.వారికి ప్రభుత్వం ఉచితంగా విద్య, వైద్యం,ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లవుతున్నా నేటికీ వ్యవసాయకార్మికుల జీవితాలలో మార్పు రాలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సహాయకార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సంఘం మండల అధ్యక్షులు బోయిళ్ళ సాంబయ్య, కల్లుగీతకార్మిక సంఘం మండల కార్యదర్శి బెల్లంకొండ ఇస్తారి,నాయకులు కాకి జయమ్మ, మధుకర్‌రెడ్డి, ఉప్పలయ్య, నర్సయ్య పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నీరా కేంద్రం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-తుంగతుర్తి



జిల్లాకేంద్రంలో నీరాకేంద్రం ఏర్పాటు చేసి గీత కార్మికులకు ఉపాధి కల్పించాలని తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం జిల్లా గౌరవఅధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్ కోరారు .శనివారం మండలకేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. గీతకార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేసేది తమ సంఘం మాత్రమేనన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పులిపంపుల సైదులుగౌడ్, రాజారామ్, గోపగాని శ్రీనివాస్‌గౌడ్,కేశగాని సైదులు, గుణగంటి సంతోష్‌గౌడ్, గోపగాని రమేశ్‌గౌడ్, అండెం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూత నివ్వాలి

నవతెలంగాణ-మోత్కూరు



పేద విద్యార్థుల ఉన్నత విద్యకు ప్రతిఒక్కరూ చేయూతనివ్వాలని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన రచయిత, సమాజ సేవకుడు డాక్టర్ పెండెం కృష్ణకుమార్ అన్నారు. మోత్కూరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం క్రీడా సామాగ్రి, దేశ నాయకుల చిత్రపటాలు, మ్యాపులు, మెడికల్ కిట్ తో పాటు విద్యార్థులకు ఉపయోగపడే కిట్లను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులే ఎక్కువగా చదువుతున్నందున దాతలు ముందుకొచ్చి పాఠశాలల అభివృద్ధికితోడ్పాటునందించాలని కోరారు. అక్షరాస్యతతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని, విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్లాస్టిక్ ను నిర్మూలించాలని, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు పెంచి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అంజయ్య, టీచర్లు ఇ.రాంప్రసాద్, బి.దుర్గాప్రసాద్, ఎం.రాంరెడ్డి, ఎ.వెంకటాచారి, జి.వెంకటేశ్వర్లు, జి.మంజుల, వి.కవిత,వెంకన్న, ఫరూక్, నిజాం, ప్రవీణ్, అచ్చిరెడ్డి, లత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ -ఆలేరు టౌన్

మండల కేంద్రంలో శనివారం దీన శరణ్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వర్గీయ ఈశ్వరి బాయి 85వ జయంతి పురస్కరించుకొని, జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినీలకు స్టడీ మెటీరియల్‌జనరల్ నాలెడ్జి,వ్యక్తిగత వికాసం పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు చింతల సాయిబాబా,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిర,ప్రేమజ్యోతి,ఉషారాణి, సునీత,పార్వతీ , ప్రభాకర్,రేణుకతదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండలంలోని తాళ్ళవెల్లెంల గ్రామంలో పది లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శనివారం నకిరికల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో పల్లెలన్నీ ప్రగతి పథంలో దూసుకెళ్తున్నాయని తెలిపారు. పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడే నాయకుడు కేసీఆర్ ఒక్కరే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొలను సునీత వెంకటేష్‌గౌడ్, ఎంపీట పద్మ, మాజీ సర్పంచ్ జనగం నరసింహగౌడ్, వార్డు సభ్యులు, నాయకులు మల్లారెడ్డి, సుంకరి యాదగిరిగౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీమాపై రైతుల అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

రైతు బీమాపై రైతుల అవగాహన కలిగి ఉండాలని జిల్లా వ్యవసాయ అధికారిని శైలజ అన్నారు. మిర్యాలగూడ రైతు వేదికలో శనివారం రైతు బీమా కొత్త మోడల్ సిస్టం గురించి వ్యవసాయ విస్తరణ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రైతు బీమా పథకం అమలులో వివిధ దశలో ఎక్కడా జాప్యం జరగకుండా రైతులు మరణించిన వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి విషయం తెలియజేయాలని సూచించారు. నూతనంగా రైతు బీమా సైట్లో పొందుపరిచిన ఆప్షన్‌ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ పీ. నాగమణి, సచిన్ దత్, మండల వ్యవసాధికారి బీ. కళ్యాణ్ చక్రవర్తి, వేములపల్లి ఏవో ఎం. రుసేంద్రమని, విస్తరణ అధికారులు ఏ సైదులు, కే రమేష్, ఎండి షఫీ, స్వప్న, సంతోష్, ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

చెరువుగట్టు దేవస్థానంలో లక్షల రూపాయలు మట్టి పాలు..

- శాశ్వతం కాదు.. తాత్కాలికమే ముద్దు
- గట్టుపైన నీరు కొనాల్సిందే..

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

శైవ క్షేత్రాల్లో అత్యంత పురాతనమైన చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయం అత్యంత ప్రాధాన్యత కలిగి ఉంది. ఈ ఆలయానికి అంతర్ రాష్ట్రాల వ్యాప్తంగా లక్షలాదిమంది భక్తులు వార్షిక బ్రహ్మోత్సవాలకు ప్రతినెల జరిగే అమావాస్య జాతరకు తరలివస్తుంటారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను దేవాదాయశాఖ అధికారులు శాశ్వతంగా నిర్మాణం చేయకుండా తాత్కాలికంగా ఏర్పాటు చేస్తున్నారు. దేవాదాయశాఖ అధికారులు నిర్లక్ష్యంతో ఏండ్ల తరబడి నిర్మాణంలో ఉన్న కళ్యాణ మండపంముందుభాగం నిర్మాణంలో ఉండడంతో స్వామివారి కల్యాణాన్ని జరిపించడానికి కళ్యాణ మండపం ఎత్తుగా ఉండడంతో మండపం ఎదురుగా ఉన్న స్థలం లోతుగా ఉండటం వల్ల కళ్యాణాన్ని కల్యాణ మండపంలో నిర్వహించకుండా ఎదురుగా ఉన్న స్థలాన్ని అధికారులు ఎంచుకున్నారు.



మట్టితో తాత్కలింగా రోడ్డును సరిచేసిన దృశ్యం...

లక్షల రూపాయలు మట్టి పాలు..

కళ్యాణ మండపం ముందు భాగంలో నిర్మాణం చేసేందుకు అధికారుల అనాలోచిత విధానంతో బ్రహ్మోత్సవాలు సమీపిస్తున్న క్రమంలో పిల్లర్లు మొదలుపెట్టరు. దీంతో కళ్యాణ మండపంలో స్వామివారి కల్యాణాన్ని జరిపిస్తే భక్తులు వీక్షించడానికి స్థలం లేకుండా పోయింది. అదేవిధంగా బ్రహ్మోత్సవాల్లో అత్యంత కీలకంగా నిర్వహించే అగ్నిగుండాలను నిర్వహించేందుకు గట్టుపైన ప్రత్యేకంగా స్థలం లేకపోవడంతో నిర్మాణం జరుగుతున్న ప్రదేశంలోనే మొదలుపెట్టిన పిల్లర్లను, సుమారు లక్ష రూపాయలు వెచ్చించి 150 ట్రాక్టర్ల మట్టితో నింపివేసి కళ్యాణం జరిగే విధంగా సిద్ధం చేశారు. అధికారుల ముందస్తు ఆలోచన లేకపోవడంతో భక్తుల సొమ్ము మట్టిపాలవుతుందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



పిల్లర్లను మట్టితో పుడ్చుతున్న దృశ్యం..

శాశ్వతం కాదు.. తాత్కాలిక మే ముద్దు..

చెరువుగట్టులో గల శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి ప్రతి నెల జరిగే అమావాస్యకు ప్రతి సోమవారం వేలాదిగా భక్తులు తరలిరావడం విశేషం. భక్తులకు కావలసిన సౌకర్యాలను శాశ్వతంగా ఏర్పాటు చేయకుండా దేవదాయశాఖ అధికారులు తాత్కాలిక పనులకే ప్రాధాన్యత ఇస్తున్నారు. నార్కట్‌పల్లి అద్దంకి రహదారి నుంచి గట్టు వైపు వెళ్లే దారిలో 3.75 మీటర్ల వెడల్పుతో రోడ్డు ఉంది. రోడ్డుకు ఇరువైపులా గుంతలు ఏర్పడి ఉన్నాయి. శాశ్వతంగా రోడ్డు నిర్మాణం చేయాల్సి ఉండగా ప్రతి ఏటా స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలకు వేల రూపాయలు వెచ్చించి మట్టితో డోజర్ ద్వారా సరిచేయడం ఆనవాయితీగా మారింది. ఎల్లారెడ్డిగూడెం గ్రామం నుంచి చెరువు గట్టు వచ్చే దారిలో కల్వర్టు ప్రమాదకరంగా ఇరువైపులా గుంతలు ఏర్పడి ఉంది. ఈ కల్వర్టుకు ఇరువైపులా శాశ్వత నిర్మాణం చేయాల్సి ఉండగా తాత్కాలికంగా కట్టెలను కట్టి ఉంచారు. ఈ కల్వర్టుకు సమీపాన నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుంటాయి. ఈ కల్వర్టు ప్రమాదకరంగా ఉండడంతో పోలీసు వారికి ప్రతిసారి తలనొప్పిగా మారింది.

గట్టు పైన నీరు కొనాల్సిందే..

శ్రీ పార్వతీ జడ రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని అమావాస్యకు లక్షలాదిమంది భక్తులు విచ్చేసి కోట్ల రూపాయల ఆదాయాన్ని సమకూరుస్తున్నప్పటికీ భక్తులకు కావలసిన కనీస సౌకర్యమైన మంచినీరు గట్టుపైన అధికారులు ఏర్పాటు చేయలేదు. గట్టు పైకి వచ్చేందుకు ఘాట్ రోడ్డు వెంట అక్కడక్కడ సింటెక్స్ ట్యాంకుల ద్వారా మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేసినప్పటికీ గట్టుపైన దాహం వేస్తే నీరు కొనుక్కొని తాగాల్సిందే. గట్టు పైన ఉన్న షాపులో లూజ్ వాటర్ పది రూపాయలకు, లీటర్ సీల్ బాటిల్ 30 రూపాయలు పెట్టి దాహం తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.



ప్రమాదకరంగా కల్వర్టు ....

వైభవంగా ప్రారంభమైన చెరువుగట్టు బ్రహ్మోత్సవాలు..

- పూర్ణాహుతిని వెలిగించిన మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి
- వేడుకలకు హాజరైన జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే చిరుమర్తి, జిల్లా పరిషత్ చైర్మెన్
- పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అర్చకులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



శైవా దేవాలయలలో అత్యంత పురాతనమైన ప్రముఖ పుణ్యక్షేత్రమైన చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం వేదాగమసార్వభౌమ, శైవాగమ చతురానన, వేదాక్షరసరస్వతీ బిరుదాంకితులు బ్రహ్మశ్రీ అల్లవరపు సుబ్రహ్మణ్యదీక్షితావధానితో విఘ్నేశ్వరుని పూజ, పాంచాహ్నిక దీక్షతో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలను రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి పాల్గొని పూర్ణాహుతిని వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ ఆచారం ప్రకారం ప్రధాన ప్రధానార్చకులు డాక్టర్ పీ.రామలింగేశ్వరశర్మ, పూర్ణకుంభంతో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి, ఎస్పీ అపూర్వరావు, జిల్లా పరిషత్ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్యకు వేద మంత్రాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భక్తులకు అత్యంత ప్రీతి చెరువుగట్టు శ్రీ పార్వతిజడల రామలింగేశ్వర స్వామి... విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి



అనాదిగా అంతరాష్ట్ర ప్రజలకు చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం అత్యంత విశ్వాసం. ప్రీతి కలిగిన దైవమని ఇక్కడికి వచ్చిన భక్తులకు కోరికలు నెరవేరుతాయని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. చెరువుగట్టు వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభ అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ బ్రహ్మోత్సవాలకు ఐదు లక్షలపైగా భక్తులు నమ్మకంతో ఇక్కడికి వస్తారని, వారి కోసం దేవాదాయశాఖ, జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని పేర్కొన్నారు. భక్తులు ఒకరోజు రాత్రి ఇక్కడ బస చేస్తే తమ కోరికలు నెరవేరుతాయని నమ్మకాన్ని అనుగుణంగా దేవాదాయ శాఖ, జిల్లా స్థాయి, అధికారులు పోలీస్ శాఖ వారు శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని అన్ని చర్యలు తీసుకున్నారన్నారు. ప్రత్యేకంగా సీసీ కెమెరాలు, మంచినీటి, మరుగుదొడ్లు, సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు. జై బోలో తెలంగాణ సినీ డైరెక్టర్ శంకర్, ఎంపీపీ సూదిరెడి నరెందర్‌రెడ్డి , ఆర్డిఓ జయచంద్రరెడ్డి, డీఎస్పీ నరసింహారెడ్డి, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మహేంద్ర కుమార్, గ్రామ సర్పంచ్ మల్లా బాలకృష్ణ, ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి, చిరుమర్తి యాదయ్య, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్.నవీన్, పర్యవేక్షకులు తిరుపతిరెడ్డి, సూపరింటెంట్ ఇంద్రసేనారెడ్డి, తాసిల్దార్ మురళీమోహన్, ఎంపీడీవో యాదగిరి గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యలేంటో చెప్పండి..ఆలోచిద్దాం..!

- జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



విద్యాసంస్థకు సంబంధించి సమస్యలు ఏమున్నాయో చెప్పండి... వాటి పరిష్కారం కోసం ప్రయత్నం చేద్దాం... అంతేకానీ పాఠశాలను మూసివేయడం తగదని జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి డ్వాబ్ సంస్థ నిర్వాహకులకు సూచించారు. వచ్చే నిధులు సరిపోక డ్వాబ్ సంస్థను కొద్ది రోజుల్లో మూసివేస్తామని నిర్వాహకులు తెలపడంతో గత కొద్దిరోజుల క్రితం నల్లగొండ ఆర్డీవో జయచంద్రరెడ్డి డ్వాబ్ పాఠశాలకు వెళ్లి పాఠశాలను కొనసాగించాలని నివాహకులకు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం డ్వాబ్ కమిటీ సభ్యులతో శనివారం డ్వాబ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. పాఠశాలను నిరంతరం కొనసాగించాలని, ఈ విద్యా సంవత్సరం పూర్తయిన అనంతరం వచ్చే విద్యా సంవత్సరం నాటికి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అర్ధాంతరంగా విద్యాసంస్థల మూసి వేయడం వల్ల విద్యార్థులకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని, అందువల్ల ఆ ఆలోచనను విరమించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. సమావేశం అనంతరం డ్వాబ్ నిర్వాహకులు, అధికారులతో పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా, ఐసీడీఎస్ పీడీ సుభద్ర, డీఈఓ బిక్షపతి, డ్వాబ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులను గుర్తించి ఆదుకోవాలి



- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు

కౌలు రైతులను తక్షణమే గుర్తించి, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ శ్రీశైలం అన్నారు. శనివారం మండలంలోని కొంపెల్లి గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులను విస్మరిస్తున్నారని, కౌలు రైతులను ప్రభుత్వం గుర్తించి వారికి గుర్తింపు కార్డులు, రుణమాఫీ, బ్యాంకు రుణాలు, రైతుబంధు వంటి రైతులకు ఇచ్చే సంక్షేమ పథకాలని కౌలు రైతులకు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామంలో 300 మంది కౌలు రైతులు ఉన్నారని, వారు ప్రధానంగా వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. గ్రామంలోని కౌలు రైతులు రైతు సంఘం చేస్తున్న పోరాటాలకు ఆకర్షతులై సభ్యత్వం పొందారు. ఆ గ్రామంలో దాదాపు పది వేల నుంచి 15 వేల వరకు భూమిని కౌలు తీసుకొని, కౌలు రైతులు సేద్యం చేస్తున్నారని, తక్షణమే ప్రభుత్వం కౌలు రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు వడ్లమూడి హనుమయ్య, నాయకులు పగిళ్ల సైదులు, జీడిమెట్ల సైదులు, బత్తుల శ్రీనివాసరావు, వీ.యాదయ్య నెలికంటి యాదయ్య, మోగుదాల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమ బదిలీలను ఆపాలి

- జీరో సర్వీస్‌తో బదిలీకి అవకాశం ఇవ్వాలి
- యూటీఎఫ్, డీటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-నల్లగొండ



సెక్రటేరియట్ నుంచి దొడ్డి దారి అక్రమ బదిలీలను ఆపి జీరో సర్వీస్‌తో బదిలీకి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయం ముందు యూటీఎఫ్ , డీటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఒకవైపు బదిలీలకు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభించి మరోవైపు దొడ్డి దారిన బదిలీలను తెరలేపి ఇప్పటికే సుమారుగా 125 పైగా రాష్ట్రవ్యాప్తంగా కొందరి కోరుకున్న ప్రదేశానికి బదిలీలు జరిగాయని పేర్కొన్నారు. 317 జీవోలో జిల్లాలు వదిలిపోయిన వారిని, స్పౌస్ వారిని పక్కన పెట్టి కొందరికి కోరుకున్న ప్రదేశానికి బదిలీ చేయడం అన్యాయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశం, రత్నయ్య, వెంకులు, కుర్షిద్ మియా, ఎస్. రాజశేఖర్ రెడ్డి, బీ.అరుణ, జీ.అరుణ, రమాదేవి శేఖర్ రెడ్డి, వెంకన్న వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ వాసికి వృక్ష శాస్త్రంలో డాక్టరేట్ ప్రదానం

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణం, భాగ్యనగర్ కాలనీకి చెందిన తమ్మడబోయిన వేణుకి డాక్టరేట్ లభించింది. టొమాటో మొక్కల పై రసాయన, సహజ పురుగు మందుల ప్రభావం అనే అంశంపై కరోనా సమయంలో ఎక్కువ సమయం తన పరిశోధనకి కేటాయించి, ప్రముఖ భారత ప్రధాని పేరుతో ప్రాముఖ్యత గాంచిన చౌదరి చరణ్ సింగ్ యూనివర్సిటీలో డాక్టర్ అమిత్ తోమర్ మార్గదర్శకత్వంలో చేసిన పరిశోధనలకి గాను 2018-2022 సంవత్సరం వృక్షశాస్త్రంలో డాక్టరేట్ ప్రదానం చేశారు. వేణు స్థానిక విజేత పీజీ కళాశాలలో వృక్ష శాస్త్ర అధ్యాపకులుగా, సినప్స్ కళాశాలలో నీట్ విద్యార్థులకి వృక్ష శాస్త్ర అధ్యాపకులుగా సేవలని అందిస్తున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, మిత్రులు, విజేత కళాశాల ప్రిన్సిపల్ తెడ్ల ధనుంజయ, హసిత కళాశాల ప్రిన్సిపాల్ మెండు వెంకట్ రెడ్డి, సినప్స్ కళాశాల కరస్పాండెట్ సురేందర్‌రెడ్డి, ప్రినిపాల్ గిరిధర్ రెడ్డి, హరిబాబు, ఆదిత్య పాఠశాల కరస్పాండెంట్ మారుతీ అమరేందర్‌రెడ్డి ప్రిన్సిపల్ బంటు నాగరాజు, తోటి అధ్యాప బృందం, పూర్వ విద్యార్థులు మేకల కళ్యాణ్ చక్రవర్తి, జల్ది రోశయ్య, దొరబాబు, గిరిజన సంఘం నాయకులు రవినాయక్, చౌదరి టుటోరియల్స్ డైరెక్టర్ సుధాకర్ చౌదరి, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు, స్థలాలు ఇవ్వాలి

- ఏఐఎఫ్‌బీ జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము

నవతెలంగాణ-మిర్యాలగూడ



పేద ప్రజలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని ఏఐఎఫ్‌బీ జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు. స్థానిక ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్-. పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పేదల నోట్లో మట్టికొడుతున్నారన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మేము ఇచ్చినమని చెప్పుకుంటున్న ఇండ్లు కానీ, తెలంగాణ ప్రభుత్వం చెప్పుతున్న డబుల్ బెడ్ రూం ఇండ్లు కానీ నేటికీ సరిగా పంపిణీ చేయలేదు. కనీసం ఇండ్ల స్థలాలు కూడ ఇవ్వడం లేదు, ఇండ్ల స్థలాలు లేని వారికి స్థలం కేటాయించి ఇంటి నిర్మాణం కోసం మూడు లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ ఇప్పటివరకు ఏ ఒక్క కుటుంబానికి కూడా ఇచ్చింది లేదని చెప్పారు. ప్రభుత్వ భూములను రాజకీయ నాయకులు కబ్జాలు చేస్తూ ఉంటే అధికారులు మాత్రం పట్టీ పట్టనట్టుగా బాధ్యరహితంగా వ్యవరిస్తునారని, ప్రజా ప్రతినిధులు, అధికారులు తక్షణమే జోక్యం చేసుకొని డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పేదలందరిని కలుపుకొని పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమంలు చేపడతామని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మహిళ విభాగం ఏఐఎఫ్‌బీ జిల్లా అధ్యక్షురాలు. చెన్నబోయిన నర్సమ్మ, టీయూసీసీ జిల్లా నాయకులు ఎండీ.జలీల్, అజీజ్, జిల్లా నాయకులు, నజీర్, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణవేణి హైస్కూల్‌లో ఆకట్టుకున్న స్పోర్ట్స్ డే

నవ తెలంగాణ-నకిరేకల్

నకరెకల్ పట్టణంలో కృష్ణవేణి హైస్కూల్ లో శనివారం నిర్వహించిన స్పోర్ట్స్ డే ఆకట్టుకుంది. పాఠశాలకు చెందిన ఆయా తరగతి విద్యార్థులు స్పోర్ట్స్ డే కార్యక్రమంలో పాల్గొని ప్రతిభను చాటారు. పాఠశాల వారు నిర్వహించిన వివిధ రకాల ఆటల పోటీల కార్యక్రమాలలో విద్యార్థులు ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నకరెకల్ మండల విద్యాధికారి నాగయ్య గారు, ఎస్సై రంగారెడ్డి, పాఠశాల డైరెక్టర్ వి. నర్సిరెడ్డి,కుత్బుల్లాపూర్ ప్రైవేట్ పాఠశాలల అడ్వైజర్ , ఎం శ్రీనివాస్ గౌడ్, యూత్ బిఆర్ఎస్ పార్టీ లీడర్ లక్ష్మీనారాయణ, పాఠశాల కరెస్పాండెంట్ యశ్వంత్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోత్సన, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



బడ్జెట్‌లో వ్యవసాయానికి అధిక నిధులు కేటాయించాలి

- రైతు సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ కందాల ప్రమీల

నవతెలంగాణ-నకిరేకల్

శాలిగౌరారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం ప్రజా సంఘాల సభ్యత్వ నమోదును రైతు సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ కందాల ప్రమీల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. ప్రతి బడ్జెట్‌లోనూ వ్యవసాయానికి అన్యాయమే జరుగుతుందన్నారు. ఈ బడ్జెట్‌లో నైనా వ్యవసాయానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు కార్డులు మంజూరు చేయాలని, రైతు బంధు ఇవ్వాలని, పండిన ధాన్యానికి మద్దతు కల్పించాలని కోరారు. ప్రకృతి వైపరీత్యాలకు నష్టపోయే రైతులకు తక్షణమే సాయం అందేలా బడ్జెట్‌లో నిధులు కేటాయించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) ప్రజా సంఘాల ఆధ్వర్యంలోఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బొజ్జ చిన్న వేంకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు చలకాని మల్లయ్య, కల్లూరి లింగయ్య, మక్క బుచి రాములు, లింగయ్య, బట్ట లింగ ప్రసాద్, గుండ్ల అంజయ్య పాల్గొన్నారు.



బాలికలను ప్రోత్సహించాలి

నవతెలంగాణ-పెద్దవూర

బాలికలను ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి రమణి తెలిపారు. శనివారం జాతీయ బాలికల దినోత్సవం వారోత్సవాల సందర్భంగా మండలంలోని నాయినవానికుంట తండా, తుంగతుర్తి అంగనివాడీ కేంద్రాలలో బేటీబచావో-భేటీ పడావో కార్యక్రమాన్నీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆడపిల్లల హక్కుల గురించి చైతన్యం కల్పించడం, బాలిక విద్య ప్రాముఖ్యత, వారి ఆరోగ్యం, పోషణపై అవగాహన పెంచడం వంటివి జాతీయ బాలికల దినోత్సవ లక్ష్యాలన్నారు. బాలికల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్ వైజర్ గౌసియా బేగం, ఉపాధ్యాయులు శ్రీనివాస్, జహీద, సర్పంచులు రమావత్ జానీ, వెంకటేశ్వర్లు, అంగనివాడీ టీచర్లు నారాయణమ్మ, అంజమ్మ రమణ, పద్మ ఆశా వర్కర్ బుచ్చమ్మ, తదితరలున్నారు.

ఎస్ఎఫ్ఐ రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

నవతెలంగాణ-దేవరకొండ

ఈనెల 30, 31, ఫిబ్రవరి 1 తేదీలలో దామరచర్లలో జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వెంకటేష్ పిలుపునిచ్చారు. శనివారం నల్లగొండ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహిస్తూ విద్యార్థుల సమస్యలపై సమరశీల పోరాటాలు నడుపుతున్న విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ అన్నారు. మూడు రోజులపాటు జరిగే శిక్షణ తరగతులలో జిల్లా వ్యాప్తంగా 200 మంది ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులలో దేశ, రాష్ట్ర రాజకీయాలపై శాస్త్రీయ ఆలోచనపై, విద్యారంగంలో ఎదురవుతున్న సమస్యల సవాలపై చర్చించి చేపట్టబోయే పోరాటాల కార్యక్రమం రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శి రాహుల్, కేతవత్తు శ్రావణ్, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : ఈ నెల 30,31 ఫిబ్రవరి 1 తేదీలలో దామచర్లలో జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులును జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీను నాయక్, నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర సైదానాయక్ కోరారు. ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాన్ని శనివారం దామరచర్ల హై స్కూల్‌లో విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న , నరేష్, తరుణ్, ఉపేందర్ ,మేఘన కల్యాణి , కవిత మౌనిక , పాల్వాయి శ్రీకాంత్ వంశీ అశోక్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

స్వామి మృతి పట్ల ఎమ్మెల్యే భాస్కర్‌రావు సంతాపం

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఫ్లోరోసిస్ బాధితుడు అంశాల స్వామి (32) మృతి పట్ల మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. పుట్టుకతో ఫ్లోరోసిస్ బాధితుడిగా ఉన్న అంశాల స్వామి తన మనోధైర్యంతో భవితరాలు ఫ్లోరోసిస్ బారినపడకూడదని, నల్లగొండ జిల్లాలో ఇకపై ఫ్లోరోసిస్ వ్యాధి ఒక్క కేసు కూడా నమోదు కాకూడదని పోరాటాన్ని ఉధృతం చేసిన మహానీయుడన్నారు. ఫ్లోరోసిస్ రక్కసిని తరిమికొట్టాలని అవిశ్రాంతంగా పోరాడి ఢిల్లీ పెద్దల ముందు సైతం ఫ్లోరోసిస్‌కు వ్యతిరేకంగా తన గళం వినిపించిన ధీశాలి స్వామి అన్నారు. ఆయన మృతి తనను ఎంతో కలచివేసిందనిని నల్లమోతు భాస్కర్‌రావు తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్టు పేర్కొన్నారు.

నిధుల లేమితో నిలిచిపోయిన ఎస్సీ కమ్యూనిటి హాలు

- మూడేళ్ళుగా స్లాబుకే పరిమితం
- 2018లో కమ్యూనిటీ హాలు మంజూరు
- ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం శూన్యం

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద మినీబాలికల గురుకుల పాఠశాల ప్రక్కన చేపడుతున్న ఎస్సీ కమ్యూనిటీ హాలు నిర్మాణం మూడేళ్ళగా పూర్తికావడం లేదు. పనులను పూర్తి చేసి భవనాన్ని వినియోగంలోకి తేవాలని అధికారులు, ప్రజాప్రతినిధులను ఎస్సీ సంఘాలు కోరుతున్నా స్పందన లేదు.



మండలంలో 26 పంచాయతీలలో 48 అవాస గ్రామలలో దళితుల జనాభా అన్ని కులాల వారివి కలిపి 35వేల మంది జనాభా ఉండగా అందులో దళితులు 13 వేల వరకు వున్నారు. వీరందరూ సభలు, సమావేశాలు, ఏమైనా కార్యాలు నిర్వహించుకోవడానికి కమ్యూనిటీ హాల్ నిర్మాణం తలపెట్టారు. హాలు నిర్మాణానికి 2018 లో సర్వేనంబర్ 401 లో అరేకరం భూమిలో నిర్మాణానికి గాను రూ.25 లక్షలు తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసింది.



ఎస్సీ, ఎస్టీలకు ఇదే సర్వేనంబర్‌లో ఎకరం 27 గుంటల భూమి ఉండగా అందులో 20 గుంటలు ఎస్సీ కమ్యూనిటి హాలుకు కేటాయించారు. కొంత ఎస్టీ కమ్యూనిటీ హాలుకు కేటాయించి ఎస్సీ కమ్యూనిటీ హాలుకు 25 లక్షలు నిధులు విడుదల చేస్తున్నామని 2017 లో తెలిపారు. 2018 నుంచి 2023 జనవరి వరకు నాలుగేళ్లయినా పూర్తి కాలేదు. కేవలం స్లాబుకే పరిమితము అయింది. చుట్టూ కంప చెట్లు , బండ రాళ్ళ, పిచ్చి మొక్కలు పెరిగి పందులు, కుక్కల నిలయంగా మారిందని దళిత సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎందుకు పూర్తి చేయడం లేదని కాంట్రాక్టర్‌ను, పంచాయతీ రాజ్ ఏఈని ప్రశ్నిస్తే నిధులు మంజూరు కాలేదని, అయిన వరకే పనులు జరిగాయని అందుకే నిలిపి వేసినట్లు చెప్పారని దళితులు ఆరోపించారు. సంబంధిత కాంట్రాక్టర్ మాత్రం అప్పటి పంచాయతీ రాజ్ ఎస్ఈ తప్పిదం వల్లనే బిల్లులు ఆగిపోయాయని, ఫైనాన్స్ అప్రూవుడ్ కాక ముందే టెండర్లు పిలిచారని, టెండర్లు అయిపోగానే పనులు ప్రారంభించామని తెలిపారు.

ఇంతవరకు ఒక్క రూపాయి కూడా రాలేదు

వల్లెం వెంకట్‌రెడ్డి (కాంట్రాక్టర్)

ఫైనాన్స్ అప్రూవుడ్ కాకముందే జీఓ నంబర్ 11 ప్రకారం డబ్బులు మంజూరైన తరువాతనే టెండర్లు పిలవాలి. టెండర్ వ్యాల్యూ 25 లక్షల టెండర్లు వేయడంతో డబ్బులు మంజూరు అవుతాయని అనుకున్నాను.12 లక్షల వరుకు పనులు చేశాను. ఇంతవరకు ఒక్క రూపాయి రాలేదు. రెండున్నర ఏళ్లుగా పని ఆగిపోయింది.

ఫైనాన్స్ డిపార్టుమెంట్‌లోనే బిల్లు ఆగిపోయింది

రామకృష్ణ (పీఆర్ ఏఈ)

ఆన్ లైన్‌లో బిల్లులు కూడా పంపించాము. కానీ పే మెంటు కావడం లేదు. బిల్లు పెట్టడంలో కూడా ఆలస్యం చేయలేదు. పూర్తయిన పనులకి కూడా డబ్బులు మంజూరు కాలేదు. అందుకే పనులు నిలిచి పోయాయి.

పనులు త్వరితగతిన పూరిచేయాలి

పులిమాల కృష్ణారావు(స్థానిక ఎంపీటీసీ)

రెండేళ్లుగా పనులు నిలిచి పోయాయి. కాంట్రాక్టర్‌ను, పీఆర్ ఏఈని అడిగితే చేసిన పనులకు ఇంతవరకు డబ్బులు రాలేదు.. అందుకే పనులు పూర్తికాకుండానే వదిలేశామని చెప్పారు. ఈ విషయంలో జిల్లా మంత్రి, ఎమ్మెల్యే స్పందించి నిధులు వచ్చేలా చేసి ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను పూర్తి చేసేలా చూడాలని తెలిపారు.



చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే కిషోర్‌కుమార్

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపల్‌కేంద్రంలోని వంగపల్లి నర్సయ్య ఫంక్షన్‌హాల్‌లో మున్సిపాలిటీలోని 14 వ వార్డు అధ్యక్షుడు మహేశ్వరం సందీప్‌నేత కుమార్తె హనిష్క మొదటి పుట్టినరోజు వేడుకకు శనివారం ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనిరాజశేఖర్, మున్సి పల్ వైస్‌చైర్మెన్, సంకేపల్లి రఘు నందన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్ కుమార్, ఎంపీపీ నెమరుగొమ్ముల స్నేహలత, కౌన్సిలర్స్ సరిత, ప్రియలత, పీఏసీఎస్ డైరెక్టర్ స్వర్ణలత నాయకులు సురేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



న్యూ గ్రాండ్ ఐటన్ నియోస్ అండ్ ఆరా న్యూఫేస్ లిఫ్ట్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

సూర్యాపేట మండలపరిధిలోని రాయినిగూడెం సన్‌సాయిహ్యూందాయ్ షోరూంలోకొత్త మోడల్స్ మార్కెట్‌లోకి వచ్చాయని న్యూ గ్రాండ్‌ఐటన్ నియాస్ అండ్ ఆరా కార్లను ఆర్టీఏ వెంకటయ్య షోరూమ్ ఎండి. వినీలరెడ్డి శనివారం ఆవిష్కరించారు. మార్కెట్‌లో విడుదలయ్యే కొత్త కార్ల సూర్యాపేటలో అందు బాటులోకి రావడం శుభ పరిణా మమన్నారు. దీని ప్రారంభధర ఐటన్ రూ.5.68 అండ్ ఆరా ప్రారంభ ధర రూ.6.29.లక్షలు ఉంద న్నారు.



శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పిస్తాం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



జపాన్ దేశంలో పనిచేసేందుకు అర్హత కలిగిన నర్సింగ్ విద్యార్థులకు ఆరునెలల పాటు జపనీస్ భాషలో శిక్షణనిచ్చి ఉద్యోగం కల్పిస్తామని తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ టామ్ కం మేనేజర్ నాగభారతి అన్నారు. శనివారం జిల్లా ఉపాధికల్పన శాఖ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో నర్సింగ్ విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ టామ్ కం కార్మిక ఉపాధి శిక్షణ కర్మాగారాల శాఖ కింద రిజిస్టర్డ్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ ద్వారా స్పెసిఫైడ్స్ కిల్డ్ వర్కర్స్ కింద జపాన్‌లో పనిచేసేందుకు అర్హత కలిగిన వారిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. 97 మంది అభ్యర్థులకు అవగాహన కల్పించారు. పరీక్షలో ప్రతిభ కనబరిచిన వారికి ఫోన్ ఈమెయిల్ ద్వారా తెలియజేస్తామని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు జపనీస్ భాషపై ఆరు నెలల పాటు రెసిడెన్షియల్ శిక్షణ జపాన్‌లో పనిచేయడానికి అవసరమైన అదనపు వృత్తిపరమైన నైపుణ్యాలు నేర్పిస్తామన్నారు. ఎంపికైన వారికి పూర్తిస్థాయి భద్రత టామ్ కం ఇస్తుందని భరోసానిచ్చారు. జపాన్‌లో ప్రతినెలా రూ.1.20 లక్షల నుండి రూ.1.50 లక్షల వరకు సంపాదించుకోవచ్చని పేర్కొన్నారు. అనంతరం జిల్లా ఉపాధి కల్పనా శాఖ అధికారి ఎస్.మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 29,30వ తేదీలలో జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం సూర్యాపేట నందున స్క్రీనింగ్ టెస్ట్‌కు హాజరు కావొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వి.చెన్నయ్య, జూనియర్‌శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారాలి

నవతెలంగాణ-తుంగతుర్తి



చదువు పట్ల ఆసక్తి పెరగాలంటే విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారాల్సిన అవసరం ఉందని ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని కేజీబీవీలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ వేడుకలలో పాల్గొని ప్రసంగించారు. ఈ మేరకు ప్రతిఒక్కరూ ఉన్నత లక్ష్యాన్ని ఎంపిక చేసుకొని ఆ లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానంలో నిలిచి కన్న తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు విద్యాసంస్థకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్‌ఓగా మహేశ్వరి, విద్యాశాఖ మంత్రిగా సవిత, ఎమ్మెల్యేగా త్రిషిత, కలెక్టర్‌గా అంజలి, డీఈఓగా వైశాలి, ఎంఈఓగా వెన్నెల వ్యవహరించారు. అనంతరం ఎంఈఓ బోయిని లింగయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడం ద్వారా క్రమశిక్షణ పెరుగుతుందన్నారు. ఈ మేరకు ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఎస్ఓ నాగలక్ష్మి ఎంపీపీ, ఎంఈఓ బోయిని లింగయ్యలతో కలిసి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకార్మిక సంఘానికి ఎన్నికలు జరిపించాలి

నవతెలంగాణ-మునగాల

మండలపరిధిలోని కలకోవ మత్స్య కా ర్మిక సహకార సంఘానికి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు డిమాండ్ చేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. సంఘంలో బోగస్ సభ్యులు వున్నారనే సాకుతో తరచూ ఎన్నికలను వాయిదా వేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గత ఏడాది జులై 31న ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ అధికార పార్టీ అండదండలతో ఎన్నికను వాయిదా వేయించారని చెప్పారు. గ్రామంలో కొంతమంది ఆరాచకశక్తులకు స్థానిక ఎమ్మెల్యే మద్దతు తెలుపుతూ ఎన్నికను వాయిదా వేయిస్తున్నారని విమర్శించారు. ఫిబ్రవరి ఒకటిన జరిగే ఎన్నికను వాయిదా వేయాలని స్వయానా ఎమ్మెల్యే అధికారులను ఆదేశించినట్టుగా తమ దృష్టికి వచ్చిందన్నారు. కో-ఆపరేటివ్ యాక్టు ప్రకారం ఒకసారి ఎన్నికల జాబితా విడుదలైన తర్వాత అభ్యంతరం తెలపడం కుదరదని గుర్తుచేశారు. సంఘంపై వివిధ రకాల అభ్యంతరాలు మోపినప్పటికి 15 సార్లు న్యాయపరంగా హక్కులు పొందామని గుర్తుచేశారు. వృత్తిదారుల సంఘంలో ఎమ్మెల్యే జోక్యం చేసుకోవడం తగదని సూచించారు. అధికారులు కూడా కోర్టు ఆదేశాలను ధిక్కరించి విధులు నిర్వహిస్తున్నారని విమర్శించారు. తప్పుడు పద్ధతులను మానుకొని న్యాయపరంగా ఎన్నికలు జరిపించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండలకార్యదర్శి చందా చంద్రయ్య, మత్స్యకార్మిక సంఘం అధ్యక్షులు అనంతు గుర్వయ్య, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

యాదమ్మ మృతి సీపీఐ(ఎం)కు తీరనిలోటు

నాగారం : దేవరకొండ యాదమ్మ మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలపరిధిలోని డి కొత్తపల్లి గ్రామానికి చెందిన దేవరకొండ యాదమ్మ అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందిందని సమాచారం తెలుసుకున్న ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్ ఆమె పార్థీవదేహానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఆమె పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకొని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో ఆ పార్టీ జిల్లా నాయకులు పులుసుసత్యం, మండలకార్యదర్శి కడియంకుమార్, మండల నాయకులు దేవరకొండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



శివన్నగూడ ప్రాజెక్టుకు అంశాల స్వామి పేరు పెట్టాల్సిందే

నవతెలంగాణ-చివ్వెంల

ఫ్లోరోసిస్ బాధితుడు అంశాల స్వామి మృతి బాధాకరమని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. శనివారం గుంపుల గ్రామంలో సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్లోరోసిస్ బాధితుడు అంశాల స్వామి సంతాప కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరోసిస్ విముక్తి కోసం అలుపెరగని పోరాటం చేసిన పోరాటయోధుడు ఫ్లోరోసిస్ బాధితుడు అంశాల స్వామి మృతి జిల్లాలో ఉన్న ఫ్లోరోసిస్ బాధితులకు జిల్లాలో ఉన్న వికలాంగులకు తీరని లోటన్నారు. 20 ఏండ్ల వయస్సులోనే ఐదుగురు ప్రధానమంత్రులను కలిసి ఫ్లోరోసిస్ సమస్యను వివరించి ఫ్లోరోసిస్ సమస్యతో అల్లాడిపోతున్న నల్లగొండ జిల్లాకు కృష్ణా జలాలను సాధించిన గొప్ప మహోన్నత ఉద్యమకారుడు అంశాల స్వామి అన్నారు. శివన్నగూడ ప్రాజెక్టుకు ఆయన పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కొల్లూరి ఈదయ్యబాబు, జిల్లా ఉపాధ్యక్షులు మున్న మధుయాదవ్, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కుర్ర గోపియాదవ్, జిల్లా ప్రధానకార్యదర్శి గుర్రం నరేష్‌రెడ్డి, జంజిరాలసుధాకర్, జిల్లేపల్లి పావని, భూక్యా సరిత, మట్టెపల్లి పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.



నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

నవతెలంగాణ-గరిడేపల్లి

అన్నిరంగాల్లోనూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండలపరిధిలోని తాళ్లమల్కాపురం గ్రామంలో జంపాల సోషల్‌సర్వీస్, ఆశ్రయం హ్యాండ్‌ఆఫ్ హోప్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం రూ.35 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీరోడ్ల నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. తాళ్ళమల్కాపురం గ్రామానికి ప్రత్యేక నిధులు మంజూరు చేశానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుక్కడపు జ్యోతిగురువయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ కడియంవెంకటరెడ్డి, ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ పోరెడ్డి శైలజరవీందర్‌రెడ్డి, ఎంపీడీఓ వనజ, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ బానోతురాములు, రేగులగడ్డ సర్పంచ్ బానోతు ఉషవెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



షాదీముబారక్, కల్యాణలక్ష్మీ చెక్కులు అందజేత

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని టౌన్‌హాల్‌లో శనివారం నియోజకవర్గ పరిధిలోని 199 మందికి మంజూరైన కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, కౌన్సిలర్ నాగేశ్వరరావు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం..

ఫిబ్రవరి 9న హైదరాబాద్‌లో మహాధర్నా

- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలోని పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయిస్తామంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9న ఇందిరాపార్కు వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లులక్ష్మీ పిలుపునిచ్చారు. శనివారం ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో స్థానిక 11వ వార్డు రాయినిగూడెంలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎనిమిదేండ్లుగా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది పేద ప్రజలు ఇండ్ల స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రన్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక గ్రామాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టింది తప్ప నేటికీ లబ్దిదారులను గుర్తించి ఇండ్లు మంజూరు చేయలేదన్నారు. ఇంటి స్థలం కలిగిన వారికి ప్రభుత్వం రూ.5 లక్షలు కేటాయించి పేదలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మేకన బోయిన సైదమ్మ, రైతుసంఘం జిల్లా కోశాధికారి కొప్పుల రజిత, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా నాయకులు నల్లమేకల అంజయ్య తదితరులు పాల్గొన్నారు



సమస్యలపై సర్వే నిర్వహిస్తున్న మల్లు లక్ష్మీ



తొలి తెలంగాణ ఉద్యమంలో నర్సింహారెడ్డి పాత్ర కీలకం

నవతెలంగాణ-సూర్యాపేట

తొలి తెలంగాణ ఉద్యమంలో కీర్తిశేషులు కన్మంతరెడ్డి నర్సింహారెడ్డి కీలకపాత్ర పోషించారని సూర్యాపేట 1969 తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం మునగాల మండలం నేలమర్రి గ్రామంలో నర్సింహారెడ్డి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. నాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో జిల్లాకు చెందిన ఉద్యమకారులు ముందుండి ఉద్యమాన్ని నడిపించాలని గుర్తు చేశారు. నాడు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం తొలి మలిదశ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన 1969 తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల్లో వాటాలను కేటాయించాలని సీఎం కేసీఆర్‌ను కోరారు. ఈ సందర్భంగా ఉద్యమ కాలం నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహారెడ్డి విగ్రహ నిర్మాణ కమిటీ కన్వీనర్ బచ్చలకూరి జార్జి, కో కన్వీనర్ మారేపల్లి పాపిరెడ్డి, నరసింహారెడ్డి కుమార్తె అపర్ణ, సోదరులు కన్మంత్‌రెడ్డి వెంకట్రాంరెడ్డి, సంఘం సహాయ కార్యదర్శి క సీతారాంరెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు నీలకంఠం చలమంద, ప్రధాన కార్యదర్శి సీహెచ్ విఘ్నేశ్వర్‌రావు, కోశాధికారి నరేంద్ర విద్యాసాగర్ రావు, ఉపాధ్యక్షులు ఉన్నం సత్యనారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.



ఉద్యమసమయంలో చెప్పిన ప్రతిమాటను నిజం చేసిన కేసీఆర్

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

ఉద్యమం సమయంలో చెప్పిన ప్రతిమాటనూ సీఎం కేసీఆర్ ఎనిమిదేండ్ల పాలనలో నిజం చేసి చూపించారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట క్యాంపు కార్యాలయంలో శనివారం కల్యాణలక్ష్మీ షాదీముబారక్ చెక్కులు అందజేత కన్నుల పండుగగా జరిగింది. నియోజకవర్గ వ్యాప్తంగా 424 మంది లబ్దిదారులకు రూ.4.24 కోట్ల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ తరహా దేశవ్యాప్తంగా అభివృద్ధి చేయడానికే కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా మారిందన్నారు. మనమంతా ఆయనకు అండగా ఉండి ఆయన నాయకత్వాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో కల్యాణలక్ష్మీ కోసం ప్రభుత్వం రూ.85 కోట్ల నిధులు ఖర్చు చేసిందన్నారు. నియోజకవర్గంలో రూ.7 వేల కోట్ల అభివృద్ధి పనులు జరిగాయన్నారు.. 2014కు ముందుతో పోలిస్తే ప్రస్తుతం గ్రామాలలో కరెంట్, తాగు,సాగు నీరు, ఎలా వస్తుందో ప్రజలు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం, వైస్‌ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడు, మండల అధ్యక్షులు వంగాల శ్రీనివాసరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

అణగారినవర్గాల పాలనరావాలి

- డీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు విశారదన్ మహారాజ్

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్



తెలంగాణ రాష్ట్రంలో అగ్రకుల రెడ్డి, వెలమ దొరల ఆధిపత్య పాలన పోయి, అణగారిన వర్గాల పాలన రావాలని డీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు విశారదన్ మహరాజ్ ఆకాంక్షించారు. శనివారం సూర్యాపేట మండలకేంద్రం నుండి దురాజ్‌పల్లిమీదుగా ఇమాంపేట గ్రామానికి 10వేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర చేరుకున్న సందర్భంగా డీఎస్పీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. తరతరాలుగా రాజకీయ బానిసలుగా బతుకుతున్న బీసీ, ఎస్సీ, ఎస్టీల పాలన అత్యవసరంగా రావాలన్నారు. అందుకోసమే 10వేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర చేపట్టానని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 10శాతం లేని మైనార్టీ వర్గాలైన, అగ్రకుల పాలనకు చరమగీతం పాడి, 90శాతం మెజార్టీగా ఉన్న అట్టడుగు వర్గాల రాజ్యం స్థాపిస్తామన్నారు. అప్పుడే బీసీ, ఎస్సీ, ఎస్టీల జీవితాల్లో మార్పులు వస్తాయన్నారు. మన రాజ్యమేస్తే బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలందరికీ ఉచిత విద్యా ,వైద్యం, ఉపాధితో పాటు భూమి, ఇండ్లు సాధించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రెహమాన్, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్, జిల్లా కన్వీనర్ కిరణ్‌కుమార్, ఇమాంపేట సర్పంచ్ పాములఉపేందర్, రమేష్, సైదులు, శ్రీనివాస్, బాలు, అంబేద్కర్, రాము, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాల గ్రామపంచాయతీలో తనిఖీ చేసిన డీఎల్‌పీఓ

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని మిర్యాల గ్రామపంచాయతీని డీఎల్‌పీఓ సాంబిరెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా గ్రామంలో నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు సంబంధించిన వివరాలను యాప్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంపీడీఓ ఇందిర ఉన్నారు.

జెడ్పీటీసీకి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-మద్దిరాల



మద్దిరాల జెడ్పీటీసీ కన్న సురాంభ వీరన్న తండ్రి వెంకటయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా శనివారం ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సురాంబ కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని చిత్రపటానికి ఆయన పూలమాలలేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లాకోఆర్డినేటర్ ఎస్ఎ రజాక్, వైస్‌ఎంపీపీ శ్రీరాంరెడ్డి, సర్పంచులఫోరం మండలఅధ్యక్షులు విషువర్ధన్‌రెడ్డి, మల్లు కపోతంరెడ్డి, జిలకర చంద్రమౌళి, బొబ్బిలి ఉపలయ్య, వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ మాజీ నాయకుడు నాగునాయక్‌కు నివాళి

నవతెలంగాణ-చివ్వెంల




మండలపరిధిలోని గుడితండాలో ఎస్ఎఫ్ఐ సూర్యాపేట మాజీ డివిజన్ అధ్యక్షుడు నాగునాయక్ మృతదేహానికి ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బానోతు వినోద్‌కుమార్, ధనియాకుల శ్రీకాంత్‌వర్మ శనివారం పూలమాలలేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2004లో డివిజన్ అధ్యక్షుడిగా పనిచేసిన కాలంలో నాగునాయక్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. విద్యార్థి ఉద్యమం బలోపేతం కోసం నిత్యం తపన పడే వారన్నారు. ఎస్ఎఫ్ఐ సూర్యాపేట డివిజన్ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన ఆయన అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధా కరమన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామన్నారు. నివాళులర్పించిన వారిలో సుమన్, రమేశ్, అజయ్ ఉన్నారు.

సాయిబాబా దేవాలయంలో రథసప్తమి వేడుకలు

హుజూర్‌నగర్ : పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో శనివారం రథసప్తమి సందర్భంగా వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా విష్ణు పారాయణం సూర్య భగవానుని స్తోత్రాలు మహిళలు పఠించారు. ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి హనుమకుమార్, ఆలయ కమిటీ చైర్మెన్ త్రిపురం అంజయ్య ,కార్యదర్శి ఓరుగంటి నాగేశ్వర్‌రావు, తోడుపునూరు శేఖర్, కుక్కడపు రామ్మోహన్‌రావు, నాగలక్ష్మీ, విజయలక్ష్మీ, రాజ్యలక్ష్మీ విజయ, సుజాత, పద్మ పాల్గొన్నారు.

అండర్-25 క్రికెట్ మ్యాచ్‌కు అవినాష్‌గౌడ్ ఎంపిక

నవతెలంగాణ-హుజూర్‌నగర్



అండర్ 25 క్రికెట్ మ్యాచ్‌కు హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ఎలుక అవినాష్‌గౌడ్ ఎంపికయ్యారు. అవినాష్‌గౌడ్ స్థానిక ప్రియదర్శని కళాశాలలో బీకాం కంప్యూటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. జాతీయస్థాయిలో జరుగుతున్న అండర్ 25 క్రికెట్ మ్యాచ్‌కు హైదరాబాద్ జట్టు నుండి ఎంపికయ్యారు. రేపు ఆదివారం నాగాలాండ్‌లో జరగబోయే మూడవ మ్యాచ్‌కి జట్టు నుండి ఆడనున్నారు. ఈ సందర్భంగా ప్రియదర్శని కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అవినాష్‌గౌడ్ జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. అవినాష్‌గౌడ్ ఒకవైపు విద్యలోనూ మరోవైపు క్రికెట్‌లో కూడా తన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నాడని తెలిపారు. రాబోయే కాలంలో క్రికెట్‌లో మరింత రాణించి మంచిపేరు ప్రఖ్యాతుల సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మట్టపల్లి రవీందర్, ఆధ్యాపకులు శ్రీనివాస్, కళాశాల బృందం తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ సిబ్బందికి పాదపూజ

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మున్సిపాల్టీలో పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బందికి మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు అధ్యక్షతన శనివారం దేవరశెట్టి వెంకన్న పారిశుద్ధ్య సిబ్బందికి పాద పూజ చేసి వారికి బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ చల్లా శ్రీలత, కౌన్సిలర్లు కొనతం వెంకటరెడ్డి, రణపంగ నాగయ్య ,అలక సరిత, బానోతు లలిత, బచ్చలకూరి ప్రకాష్, వేమూరి నాగవేణి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
4
ఆదివారం 29 జనవరి 2023





చెక్కు అందజేత

నవతెలంగాణ -వలిగొండ రూరల్

మండలంలోని వెలువర్తి గ్రామానికి చెందిన పసల చెన్నయ్యకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ రూ.60 వేల చెక్కును శనివారం పసల అన్నమేరి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కలుకూరి రాములు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పిట్టల కుమార్, ప్రధాన కార్యదర్శి నాగిళ్ల యాదగిరి, విద్యా కమిటీ చైర్మన్ కడవేరు యాదగిరి, పాల సహకార సంఘం చైర్మెన్ బూడిద పాపయ్య, మాదాను రఫేల్, ఎడవల్లి యాదయ్యపాల్గొన్నారు.

తపాల శాఖ పొదుపు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ -రామన్నపేట

తపాల శాఖలో నూతనంగా అమలు చేసిన పొదుపు పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ నార్త్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ సిహెచ్. రవి సూచించారు. శనివారం మండల కేంద్రంలోని తపాలా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఏక్ దిన్ మే ఏ కరోడ్ అకౌంట్స్ కార్యక్రమంలో భాగంగా కొమ్మాయి గూడెం గ్రామంలో తపాల శాఖ అధికారులు సిబ్బంది ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తపాల శాఖ సేవలను విస్తృతం చేస్తుందని ఆయన అన్నారు. ఫిక్స్ డిపాజిట్లపై కేంద్ర ప్రభుత్వం వడ్డీ రేట్లు పెంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జల్లెల లక్ష్మి పెంటయ్య, తపాల సిబ్బంది మెయిల్ ఓవర్సీర్ వెంకటేష్, మతిన్, ఎండి.గౌస్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

గంధమల్ల రిజర్వాయర్ కోసం నిధులు కేటాయించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు మాటూరి బాలరాజు

నవతెలంగాణ -ఆలేరుటౌన్/ ఆలేరురూరల్

రాష్ట్ర వార్షిక బడ్జెట్లో ఆలేరు ప్రాంతానికి సాగు, తాగునీరు అందించే గంధమల్ల రిజర్వాయర్ కోసం నిధులు కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు కోరారు. ఆ పార్టీ పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో గంధ మల్ల రిజర్వాయర్‌కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు ముందు సీఎం కేసీఆర్ ఆలేరు ప్రాంతంలో నిర్వహించిన సభలో ఆలేరు ప్రాంతానికి సాగు, తాగునీరు అందించే గంధ మల్ల రిజర్వాయర్ పనులు చేపడతామని ఇక్కడ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. 8 ఏండ్లు గడిచిపోయినప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు గంధ మల్ల రిజర్వాయర్ కోసం తట్ట మట్టి తీయలేదన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్టుగా 2023 -24 బడ్జెట్లో రిజర్వాయర్ నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టు పనులు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్ , మండల కార్యదర్శి ధూపటి వెంకటేష్, సీఐటీయూ మండల కన్వీనర్ మొరిగాడి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్, సూదగాని సత్య రాజయ్య , ఘనగాని మల్లేష్ ,నల్ల మాస తులసయ్య ,పిక్క గణేష్ ,డివైఎఫ్ఐ జిల్లా సహా కార్యదర్శి



చెన్న రాజేష్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్ ,డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు వడ్డేమాన్ విప్లవ్ , నాయకులు మొరిగాడి మహేష్ , మొరిగాడి అజయ్, అశోక్ ,అంజయ్య ,మోడీ గాడి లక్ష్మణ్ ,కటకం సుదర్శన్, గొడుగు దాసు ,సంఘీ రాజు, ఎక్కాల దేవి, భాస్కర్, బొమ్మగంటి లక్ష్మీనారాయణ, చెక్క పరశురాములు నిడిగొండ వాలి, ఎర్ర రాజు,చౌడబోయిన యాదగిరి, ఐలయ్య పాల్గొన్నారు.

నేషనల్ పంచాయతీ అవార్డుల కోసం ప్రతిపాదనలు

- అదనపు కలెక్టర్ దీపక్ తివారి

నవతెలంగాణ -భువనగిరిరూరల్



నేషనల్ పంచాయతీ అవార్డ్స్ కోసం శనివారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మండల స్పెషల్ ఆఫీసర్లు, మండల అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులతో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి సమావేశమై జిల్లాలో 27 గ్రామ పంచాయతీలను ఎంపిక చేసి రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి కమిషనర్ కార్యాలయానికి ప్రతిపాదనలు పంపారు. బీదరిక నిర్మూలన, ఆరోగ్యవంతమైన గ్రామపంచాయతీలు, మహిళా సాధికారత, బాల బాలిక సహాయక కార్యక్రమాలు, సామాజిక భద్రత, గ్రామపంచాయతీ సుపరిపాలన, సురక్షిత తాగునీరు, పరిశుభ్రత పచ్చదనం, మౌలిక సదుపాయాల స్వాలంబన, తదితర 9 అంశాలకు సంబంధించి ఒక్కొక్క అంశంలో మూడు గ్రామ పంచాయతీల చొప్పున జిల్లాలో 27 గ్రామ పంచాయతీలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అడిషనల్ పిడి నాగిరెడ్డి, జిల్లా సహకార అధికారి పరిమళ, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా ఉద్యానవన అధికారి అన్నపూర్ణ, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా భూగర్భ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జ్యోతి కుమార్, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్ పనులను పకడ్బందీగా నిర్వహించాలి

స్వచ్ఛ సర్వేక్షణ్ పనులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.శనివారం నాడు ఆయన తన చాంబర్లో మున్సిపల్ కమిషనర్లతో సమావేశమై స్వచ్ఛ సర్వేక్షణ్ ప్రనులను సమీక్షించారు. ఓడిఎఫ్ పనులకు సంబంధించి అన్ని డాకుమెంట్లను ఈనెల 31 లోగా అప్ లోడ్ చేయాలని తెలిపారు. 100 శాతం ఇంటింటి చెత్త సేకరించాలని, తడి చెత్త పొడి చెత్త నిర్వహణ చేపట్టాలని, ఇండ్లు, భవన నిర్మాణాల వ్యర్థాల నిర్వహణపై తగిన చర్యలు తీసుకోవాలని, ఇంటి వద్దే హోమ్ కంపోస్టింగ్ నిర్వహించేందుకు ప్రజలను ప్రోత్సహించాలని ఆదేశించారు. భువనగిరి మున్సిపాలిటి 3 స్టార్ కోసం, మిగతా మున్సిపాలిటీలు వన్ స్టార్ కోసం అప్లై చేయాలని సూచించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 లో భాగంగా జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు ఉత్తమ ప్రతిభ కనబరచి మంచి ర్యాంకింగ్ తెచ్చేందుకు కృషి చేయాలని సూచించారు.

బీసీ కులగణన చేపట్టాలని కోటి సంతకాల సేకరణ

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

బీసీ కులగణన చేపట్టాలని,52 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలో బీఎస్పీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి అందోజు శంకరాచారి,ఏర్పుల అర్జున్ పాల్గొని ప్రసంగించారు. సమాజంలో అత్యధికంగా ఉన్న బీసీ ఓట్లతో గెలుపొందిన పాలకులు బీసీ ఘనంగా చేపట్టడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు.. వెంటనే బీసీ ఘనంగా చేపట్టి బీసీలకు రావలసిన పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ ఉపాధ్యక్షులు బొట్ల శివ,ప్రధాన కార్యదర్శి కత్తుల పరమేష్,కార్యదర్శి కత్తుల నరసింహ,మహిళా కన్వీనర్ కత్తుల పద్మ, మండల అధ్యక్షులు ఎర్రోళ్ల వెంకటయ్య ఉపాధ్యక్షులు గోస్కొండ రవి, ప్రధాన కార్యదర్శి వరికుప్పల మధు,బీసీ సంఘం మండల అధ్యక్షులు గణం నరసింహ,సీపీఐ గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు అంజయ్య, సంజీవ,ఈసం సోమేశ్ పాల్గొన్నారు.



నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం



వరికి తెగుళ్ల ఆశించడంతో దెబ్బతిన్నాయని, రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రోగాల బారిన పడ్డ వరి చేలను శనివారం స్థానిక సీపీఐ(ఎం) నాయకులతో కలిసి మండలంలోని నాగంవారిగూడెంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సాగు చేసిన వరి పైరుకు తెగులు సోకి తీవ్రంగా నష్ట పోతున్నారన్నారు. ఇప్పటికే వరి సాగు ఖర్చులు పెరిగి రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ స్థితిలో ఎర్ర తెగులు, గొట్టం పురుగు ఆశించి ఎర్రగా మారి నాటు వేసిన వరిచనిపోతున్నదన్నారు. అధికారులు తగు సూచనలు ఇవ్వకపోవడంతో పురుగు మందుల అమ్మకం షాపు యజమానులు తమకు తోచిన విధంగా క్రిమిసంహారక మందులు రైతులకు కట్టబెడుతూ మరింత ఆర్థిక నష్టాలకు గురి చేస్తున్నారన్నారు.రైతులకు అవగాహన కల్పించడంలో వ్యవసాయ సిబ్బంది నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. తెగుళ్ల బారికి గురై నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం ఉచితంగా క్రిమిసంహారక మందులు సరఫరా చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రై సంఘం గ్రామ అధ్యక్షులు జనగల యాదయ్య, ఉపాధ్యక్షులు బద్దం నర్సిరెడ్డి,రైతులు వెంపల్ల నర్సిరెడ్డి,గుత్త రాజేందర్‌రెడ్డి, ముక్కర్ల చంద్రయ్య,గుండు దశరథ,గుండు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ- భువనగిరిరూరల్



74వ గణతంత్ర దినోత్సవం వేడుకలలో భువనగిరి పెద్ద చెరువు కట్ట పైన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టకుండా అవమానపరిచ్చిన భువనగిరి మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టకుండా స్థానిక సంస్థల జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, భువనగిరి శాసనసభ్యుల సమక్షంలో జాతీయ జెండా ఎగరవేశారని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందించి మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ బి, నాగిరెడ్డికి నిన్నటి రోజునే షోకాస్ నోటీసులు జారీ చేసినట్లుగా ప్రజాసంఘాల నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ వైఎస్సార్‌టిపి జిల్లా అధ్యక్షులు అతహార్ కౌన్సిలర్లు ఈరపాక నరసింహ వడిచర్ల కృష్ణ యాదవ్ , పడిగెల ప్రదీప్, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు కుతాడి సురేష్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు రావుల రాజు, పిట్టల బాలరాజ్ , పల్లెల యాదగిరి, నివాస్ అందే నరేష్ వసీం అక్రం మహేందర్ సాయి ప్రభాకర్ పాల్గొన్నారు.

కరూర్ వైశ్య బ్యాంక్ కౌంటర్ ప్రారంభం

నవతెలంగాణ -యాదగిరిగుట్ట



యాదగిరి కొండపైన కరూర్ వైశ్య బ్యాంక్ సౌజన్యంతో శాశ్వత పూజలు,విరాళాల సేకరణ ,ప్రచార శాఖ కు సంబంధించిన కౌంటర్‌ను దేవస్థానం ఈఓ గీతారెడ్డి శనివారం ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కౌంటర్లు ఏర్పాటు సహకరించిన కరూర్ వైశ్య బ్యాంక్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో అదనపు ఈవో దోర్బాల భాస్కర్ శర్మ ,ఏఈఓ గజ్వేల్ రఘు , సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో ..

12గంటలైనా రాని అధికారులు

నవతెలంగాణ -ఆలేరురూరల్



ఆలేరు మండల తహసీల్దార్ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం 12 దాటినా తహసీల్దార్, సిబ్బంది రాకపోవడంతో వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు ఇబ్బందులు పడ్డారు. తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు అందుబాటులో ఉండకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ప్రజలు, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యలను పరిష్కరించడంలేదని, నెలలతరబడి కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పై అధికారులు తహసీల్దార్ కార్యాలయం పై దృష్టి పెట్టి ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించేలా చూడాలని పలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

కలెక్టర్ ఆఫీసుకు వెళ్లాం

తహసీల్దార్ రామకృష్ణ

ఉదయం 9 గంటల 30 నిమిషాలకు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లాను. తిరిగి మధ్యాహ్నం సమయంలో ఆలేరుకు వచ్చాను. మళ్లీ నాలుగు గంటలకు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లాను .తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది ఒకరో ఇద్దరు మినహాయించి అందరూ ఉన్నారు. ఆఫీస్ పని మీద కలెక్టర్ కార్యాలయానికి వెళ్లాను రోజు 10 గంటల లోపే కార్యాలయంలో ఉంటున్నాను.

ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం పోరాడాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు యాదగిరి

నవతెలంగాణ-మోత్కూర్



ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని వ్యవసాయ కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి అన్నారు. మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో శనివారం వ్యవసాయ కార్మిక సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు, కూలీల వలసలను నివారించి ఉపాధి భద్రత కోసం అనేక పోరాటాల ఫలితంగా 2005లో అప్పటి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం తెచ్చిందన్నారు. ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేలా కుట్రలు చేస్తుందన్నారు. కేంద్రప్రభుత్వం కుట్రలు మాని కూలీలకు ఉపాధి కల్పించేలా వచ్చే బడ్జెట్లో ఉపాధి హామీ చట్టానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి గుండు వెంకటనర్సు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పిట్టల చంద్రయ్య, కార్యదర్శి మెతుకు అంజయ్య, నాయకులు కొంపెల్లి గంగయ్య, వెండి మాధవి, చందు తదితరులు పాల్గొన్నారు.

పాలడుగులో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-మోత్కూరు

మండలంలోని పాలడుగు గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని సర్పంచ్ మరిపెల్లి యాదయ్య శనివారం జిల్లా గ్రంథాలయ అధికారి మధుసూదన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు కోసం గ్రామపంచాయతీ తరపున గది, ఫర్నీచర్, కుర్చీలు, ర్యాకులు లాంటివసతులు కల్పిస్తామన్నారు. అనంతరంపాలడుగు గ్రామానికి వచ్చే నైట్ హాల్ట్ ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని కోరుతూ యాదగిరిగుట్ట డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎడ్ల భగవంతు, మిడిదొడ్డి పురుషోత్తం, ముక్కెర్ల మహేష్ పాల్గొన్నారు.



కల్యాణ లక్ష్మి పథకం పేదలకు వరం

నవతెలంగాణ- యాదగిరిగుట్ట



సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి పథకం పేద ప్రజలకు ఆడబిడ్డలకు వరం లాంటిదని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని గొంగిడి నిలయంలో వంగపల్లి గ్రామానికి చెందిన కళ్యాణ్ సింధు, గుర్రం అనూష ,జోగు ఝాన్సీ ,నీలం పూర్ణిమ ,ఏడవల్లి సింధు ,జోగు భవానిలకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు .ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ భారత దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇటువంటి పథకం లేదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వంగపల్లి ఉపసర్పంచ్ రేపాక స్వామి,మండల ప్రధాన కార్యదర్శి మిట్ట వెంకటయ్య ,గ్రామ శాఖ అధ్యక్షులు అచ్చిన కృష్ణ స్వామి,కార్యదర్శిలు గుర్రం శంకర్ ,నాయకులు గవ్వల సిద్దులు,కానూరు సంధ్య ,బొట్టు రాజు ,ఏడవెల్లి గాయత్రి ,సిస చంద్రశేఖర్, కానుగు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత వృత్తి అభివృద్ధికి రూ.10వేల కోట్లు కేటాయించాలి

నవతెలంగాణ- ఆలేరుటౌన్

కలుగీత అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో పదివేల కోట్ల రూపాయలు కేటాయించాలని రాష్ట్ర గీతా పనివారాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ కోరారు. మండల కేంద్రంలో శనివారం టీఎన్జీవో భవనం ఆవరణలో రాష్ట్ర గీతా పనివారాల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి సమావేశం సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఐలి సత్తయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర గీతా పనివారాల సంఘం కోసం మాజీ పార్లమెంటు సభ్యులు బొమ్మగాని ధర్మభిక్షం సంఘం స్థాపన చేశాడన్నారు. గీతా కార్మికులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, రాష్ట్ర కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, గాజుల యాదగిరి , చెక్క వెంకటేష్ ,గుండ్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మండల వ్యవసాయాధికారి నాగరాజుకు సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మండల వ్యవసాయాధికారి ముత్యాల నాగరాజుకు ఉత్తమ వ్యవసాయాధికారిగా అవార్డు వచ్చినందుకుగాను శనివారం పట్టణకేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో మండల పరిధిలోని ఎరువులు అండ్ పురుగుల మందుల షాపుల డీలర్లు నాగరాజును పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా డీలర్లు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉత్తమ ప్రతిభ కనబర్చి అవార్డు అందుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలర్లు బి.శ్రీనివాస్, బీఎన్.గౌడ్, ఆర్.చంద్రశేఖర్, జాల మల్లేశ్‌యాదవ్, ఎం.శ్రీకాంత్‌గౌడ్, పెంటయ్య, మల్లేశ్‌గౌడ్, శివ, మహేశ్, శేఖర్, మహేందర్, సైదులు, మల్లేశ్ పాల్గొన్నారు.

సీపీఐఎంఎల్‌నుండి శీలం స్వామి బహిష్కరణ

నవతెలంగాణ -ఆలేరుటౌన్

సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా ముఠాలు కడుతూ, ఇతర పార్టీల సభ్యులతో ఐక్య వేదికగా పనిచేస్తున్న శీలం స్వామిని బహిష్కరిస్తున్నట్టు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ గతంలో అనేకసార్లు తన పద్ధతిని సరి చేసుకోవాలని చెప్పిందని పేర్కొన్నారు. ఆయనకు పార్టీతో ఎలాంటి సంబంధం ఉండదని పేర్కొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ- భువనగిరిరూరల్

మండలంలోని చీమల కొండూరు గ్రామానికి చెందిన మంగళపల్లి సత్తయ్య దశదిన కర్మ కు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు (మంగ జమాల్ లక్ష్మీ ఫౌండేషన్) చిన్నం శ్రీనివాస్ 50కిలోల బియ్యం పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు మైసయ్య నాగయ్య చక్రపాణి కోటేష్ పోచమ్మ చంద్రయ్య ఎల్లయ్య వెంకటేష్ నరసింహ రాజు కర్ణాకర్ దుర్గయ్య ఉప్పలయ్య విజయ్ కుమార్ పాల్గొన్నారు.

మీ అందరి ఆశీస్సులతో మళ్లీ ఎమ్మెల్యే అవుతా

- మోడీకి బట్టల మీద ఉన్న సోయి దేశ అభివృద్ధిపై లేదు
- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ- రామన్నపేట



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో నకిరేకల్ నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని, అందరి ఆశీస్సులు అందిస్తే మళ్లీ ఎమ్మెల్యే అయి అనుకున్న పనులన్నీ పూర్తి చేస్తానని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం మండలంలోని బాచుప్పల గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం 35 లక్షల రూపాయలు నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అంతకుముందు మండలంలోని సిరిపురం గ్రామంలో భద్రావతి కల్యాణ మహోత్సవానికి హాజరై దేవాలయ నిర్మాణానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నీర్నముల గ్రామాలలో గౌరీ సమేత చంద్రశేఖర స్వామి అగ్ని గుండాల కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాచుప్పల గ్రామంలో గ్రామ సర్పంచ్ ఒక్క కృష్ణవేణి పురుషోత్తం రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ అతి స్వల్ప సమయంలోనే నియోజకవర్గ రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలోని గ్రామాలలో అభివృద్ధిని పరుగులు పెట్టించిన నాయకుడు కేసీఆర్ అని ఆయన అన్నారు.దేశంలో పేద వర్గాల సంక్షేమం కోసం పాటుపడే నాయకుడు కేసీఆర్ మాత్రమే ఆయన తెలిపారు. దేశ ప్రధాని మోడీకి వస్త్రాలు, వేషధారణ మీదున్న సోయి దేశాభివృద్ధి మీద లేదని ఆయన విమర్శించారు. తెలంగాణ అభివృద్ధిపై బిజెపి ప్రభుత్వం వివక్ష చూపుతుందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, జడ్పిటిసి పున్న లక్ష్మి, ఎంపీపీ కే జ్యోతి, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు గుత్తా నరసింహారెడ్డి, ఎడ్ల మహేందర్ రెడ్డి, మెట్టు మహేందర్ రెడ్డి, పిట్ట కృష్ణారెడ్డి, ఉప్పు ప్రకాష్, ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, దోమల సతీష్, గాదే పారిజాత, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, నాయకులు అంతటి రమేష్, బద్దుల రమేష్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

నవతెలంగాణ-మోత్కూరు

పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ప్రభుత్వ పాఠశాలలకు మంచి పేరు తీసుకరావాలని దాత, దాచారం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు కర్నె వీరేశం కోరారు. మోత్కూరు మండలం దాచారం, పాటిమట్ల ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు శనివారం ఆయన స్టడీ మెటీరియల్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యం ఎంచుకుని దాని సాధన కోసం ఇప్పటి నుంచే కృషి చేయాలన్నారు. దాచారం పాఠశాలకు గ్రామానికి చెందిన గంగుల రాములు జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు రూ.25 వేల విలువ కలిగిన టీవీ అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు మన్నె అగ్గిరాములు, శ్రీనివాస్ రెడ్డి, టీచర్లు ఎం.లింగమల్లు, సిహెచ్.స్వప్న, బి.హన్మంతు, టి.ఉప్పలయ్య, జిల్లా కనకరత్నం, మేడబోయిన యాదగిరి, అన్నారం హరిబాబు, కురుమేటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌సీసీతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

నవతెలంగాణ - ఆలేరుటౌన్



ఎన్‌సీసీ లో విద్యార్థులు శిక్షణ పొందడం ద్వారా వారి భవిష్యత్తు బాగుంటుందని, విద్యార్థులు క్రమశిక్షణతో పాటు దేశభక్తిని అలవరచుకుని దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని ఆర్మీ అధికారి సుబేదార్ మేజర్ సుహాస్ కదమ్, ప్రధానోపాధ్యాయులు ఎస్.నారాయణ అన్నారు. శనివారం స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఆలేరు, పోచన్నపేట ఉన్నత పాఠశాలలకు చెందిన క్యాడెట్లకు పదో ఎన్సీసీ వరంగల్ బెటాలియన్ ఆధ్వర్యంలో ఆర్మీ వింగ్ కి సంబంధించిన ఎన్‌సీసీ 'ఏ' సర్టిఫికెట్ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రమశిక్షణ, జాతీయ సమైక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించి ఉత్తమ లక్షణాలు గలయువతను తయారు చేసేందుకు ఎన్‌సీసీ ఉపయోగ పడుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు శారీరక, రాత పరీక్షలో పరీక్షలు నిర్వహించారు. 26 మంది బాలికలు, 43 మంది బాలురు ఈ పరీక్షలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు దూడల వెంకటేష్, బాలారెడ్డి, పదవ తెలంగాణ ఎన్‌సీసీ బెటాలియన్, వరంగల్ అధికారులు హవల్దార్ విజయ్ బర్ధార్ సీనియర్ క్యాడెట్లు ప్రణయ్, పృథ్వి, మణి, వైష్ణవి, గాయత్రి, లావణ్య, భరత్, అనాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సోమప్ప జాతరకు వేలంపూర్తి

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలపరిధిలోని బూర్గుల తండా సోమప్ప సోమేశ్వరదేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా శనివారం నాడు నిర్వహించినప్రసాదాల వేలం పూర్తయినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్ రాచకొండ శ్రీనివాసరావు, ఆలయ మేనేజర్ మృత్యుంజయ శాస్త్రి తెలిపారు.మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 17 నుండి 21 వరకు ఆలయప్రాంగణంలో కొబ్బరికాయల విక్రయానికి వేలం నిర్వహించగా నేరేడుచర్లకు చెందిన ఎం.వెంకన్న రూ.85 వేలకు దక్కించుకున్నారు.లడ్డూ పాటను జి.శ్రీనివాస్‌రెడ్డి రూ.75 వేలకు దక్కించుకోగా, సైకిల్ స్టాండ్ బూర్గులతండాకు చెందిన ఎం.సత్యం రూ .5 వేలకు వేలంలో దక్కించుకున్నారు.వేలం పాట మిర్యాలగూడ డివిజన్ ఇన్‌స్పెక్టర్ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీసభ్యులు వీరప్ప, సైదులు, పార్వతి ఆలయ అర్చకులుశ్రీనివాస్‌శర్మ, లక్ష్మీనారాయణ, సోమారం సర్పంచ్ రమణనాగేష్ ఉపసర్పంచ్ కొండా లక్ష్మమ్మ వెంకన్న, వార్డుసభ్యులు నాగరాజు, భిక్షం, వెంకటయ్య బూర్గులతండా సర్పంచ్ రోజా నాగు, సుదర్శన్, రఫిక్, ఎలిషా,బజార్, సుందర్, నేరేడుచర్ల లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాస్, వెంకట్రాంనాయక్ పాల్గొన్నారు.



సూర్య దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేకపూజలు

నవతెలంగాణ-అర్వపల్లి

మండలపరిధిలోని తిమ్మాపురం గ్రామంలోని తెలంగాణలో తొలి సూర్య క్షేత్రం అఖండ జ్యోతి స్వరూప సూర్యనారాయణ దేవస్థానంలో శనివారం రథసప్తమి వేడుకలు నిర్వహించారు.కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.దర్శంగా ఆలయ కమిటీ చైర్మెన్, సభ్యులు అపూర్వ స్వాగతం పలికారు.అనంతరం ఆలయ పూజారులు, వేదపండితులు ఎమ్మెల్యేచే పూజలు చేయించారు.అనంతరం సూర్యనారాయణ సూర్యనారాయణ స్వామి ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన సూర్యనారాయణ రథాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జదీపికాయుగంధర్‌రావు, డీసీఎంఎస్ చైర్మెన్ వట్టెజానయ్యయాదవ్, ఎంపీపీ మన్న రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ వైస్ ఎంపీపీ మారిపెద్ది భవాని శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి


నవతెలంగాణ-నూతనకల్

మండలకేంద్రంలో జరిగే జిల్లాస్థాయి గౌడ హక్కుల పోరాట సమితి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శనివారం ఆ సమితి నాయకులు ఒక ప్రకటనలో కోరారు.సమ్మేళనానికి జిల్లా పరిషత్ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణగౌడ్‌తో పాటు ఆ సంఘం జిల్లా నాయకులు, సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడుగా మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బిక్కి బుచ్చయ్యగౌడ్ ఎన్నికయ్యారని పేర్కొన్నారు.గౌడ హక్కుల సాధనకు జిల్లా ఉపాధ్యక్షునిగా నియామకం చేసిన రాష్ట్ర అధ్యక్షులు యెలికట్టె విజయ్ కుమార్‌గౌడ్, జిల్లా అధ్యక్షులు చిత్తలూరి నారాయణగౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మెన్ మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, తుంగతుర్తి మార్కెట్ చైర్మెన్ పులుసు యాదగిరిగౌడ్, తుంగతుర్తి ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్,సూర్యాపేట కౌన్సిలర్ రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, నూతనకల్ ఫ్యాక్స్ చైర్మెన్ కనకటి వెంకన్నగౌడ్, మాజీ ఎంపీపీ తాడూరి లింగయ్యగౌడ్, మాజీ కౌన్సిలర్ వర్దెల్లి శ్రీహరిగౌడ్ పాల్గొంటారని తెలిపారు.

బీరప్పను అభినందించిన కొరటికల్ ప్రజలు

నవతెలంగాణ-మునుగోడు

కొరటికల్ గ్రామం నుండి రేగట్టె గ్రామమునకు పోయే దారి మోకాళ్ల లోతు గుంటలతో అస్తవ్యస్తంగా ఏర్పడడంతో ఆ దారిగుంట వెళ్లే రైతులు, వాహనదారులు ప్రయాణం చేసేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన మందుల బీరప్ప తమ సొంత డబ్బులతో మట్టి పోయించి జేసీబీతో సదును చేయించారు. ఈ సందర్భంగా బీరప్ప మాట్లాడుతూ కొరటికల్ గ్రామం నుండి రేగట్టె గ్రామంకు వెళ్లే రహదారిని మరమ్మతులు చేయాలని అధికారులకు



విన్నవించినప్పటికీ పట్టించుకోకపోవడంతో మరమ్మతులు చేసే నాధుడు లేకపోవడంతో ఆ దారిగుంట వెళ్లే ఎంతోమంది ప్రయాణికులు ప్రమాదాలబారినపడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. సొంత డబ్బులతో రోడ్డు నిర్మాణం చేయించిన మందుల బీరప్పను గ్రామస్తులు ప్రజలు, అభినందించారు.

వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో రథసప్తమి వేడుకలు

నవతెలంగాణ-నేరేడుచర్ల

మాఘమాసం శుక్లపక్షమి సప్తమి రోజు సూర్య భగవానుడు అవతరించిన రోజునే రథసప్తమిగా పిలుస్తారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో రథసప్తమి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.వనితా క్లబ్ ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సంధ్య గృహంలో సూర్యుని కిరణాలు పడే చోట క్లబ్ అధ్యక్షురాలు వీరవల్లి శ్రీలత, కోశాధికారి యాగా భాగ్యలక్ష్మిలతో కలిసి ఆవు పేడతో తయారుచేసిన పరమాన్నాన్ని సూర్య భగవానుడికి నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ గరినె అరుణ, పట్టణ ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు కంది బండ వాసంతి , వనితా క్లబ్ సభ్యులు లకుమారపు సువర్ణ , సింగిరికొండ ఇందిర , వెంపటి కరుణ , పోలిశెట్టి పద్మ , రాధిక పాల్గొన్నారు.





మామిడి బాలసైదులు మృతి బాధాకరం

నవతెలంగాణ-గరిడేపల్లి

మామిడి బాలసైదులు ఆకస్మిక మరణం బాధాకరమని సర్పంచ్ యడవెల్లి చంద్రారెడ్డి అన్నారు.మండల పరిధిలోని అప్పన్నపేట గ్రామానికి చెందిన బాలసైదులు శనివారం మృతిచెందగా ఆయన మృతదేహానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగనబోయిన రామకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ అమరవరపు భిక్షం, సీపీఐ(ఎం) గ్రామ శాఖ అమరవరపు నాగయ్య, స్వామి, సైదులు, భాస్కర్, రమేష్, సైదులు, వెంకటయ్య, వీరబాబు, నరేందర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సదరం క్యాంపు ప్లాట్ బుకింగ్ టైం పెంచాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

సదరం క్యాంప్ ప్లాట్ బుకింగ్ టైం పెంచాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం ఆయన మండలకేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు.ఎంతోమంది వికలాంగులు మీసేవ వద్దకు వచ్చి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, అన్ని గ్రామాల్లో మీ సేవ సౌకర్యం లేక మండల కేంద్రానికి వచ్చేసరికి టైం అయిపోవడంతో వికలాంగులు ఇబ్బందులు గురవు తున్నారన్నారు.ప్రతినెలా మండలకేంద్రంలోనే క్యాంప్ ఏర్పాట్లు చేయాలని, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి స్పందించి ప్లాట్ బుకింగ్ టైం మూడు గంటలపాటు కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గాదుదుల అవిలయ్య మాతృమూర్తి గాదుదుల లింగమ్మ ఇటీవల మృతిచెందగా శనివారం ఆమె దశదినకర్మకు తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ హాజరయ్యారు.ఆమె చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు.అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ రజాక్, ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ కనకటి వెంకన్న, ఎంపీటీసీ గాదుదుల రజిత లింగరాజు, కుటుంబసభ్యులు గాదుదుల పరమేష్, సతీష్ పాల్గొన్నారు.

కౌశిక్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీమతి తమిళ సై సౌందర్యరాజన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ నాయకుడు కౌశిక్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, మహిళా లోకానికి న్యాయం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియంరామచంద్రయ్య డిమాండ్ చేశారు.తిరుమలగిరి మండలకేంద్రంలో పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ నాయకులు అవగాహన లేకుండా రాజ్యాంగం పట్ల గౌరవం లేకుండా, మహిళలని కూడా చూడకుండా మాట్లాడుతున్నారన్నారు.మహిళా సమాజాన్ని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసి వారి అహంకారాన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగం పట్ల విశ్వాసం లేకుండా ప్రజాస్వామ్యాన్ని అవహాస్యం



చేస్తున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం పాడతారని హెచ్చరించారు.బీఆర్ఎస్ నాయకులు మహిళ లోకానికి క్షమాపణ చెప్పకపోతే బీజేపీ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో నాయకులు బొట్టు అబ్బయ్య మేడబోయిన యాదగిరి, దీనదయాల్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, గౌరీ శ్రీనివాస్, బయ్యని రాజు, తౌలిశలమల్లారెడ్డి, చొల్లేటి నరేష్, వేల్పుల బంగారుస్వామి, ఆకుల వీరయ్య, బందెల దేవరాజు, ఈదునూరి సుభాష్‌రెడ్డి, నిర్మల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని లింగాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకుడు మామిడి నవీన్‌గౌడ్ స్రవంతిల వివాహం శనివారం మండల కేంద్రములోని సత్య గార్డెన్స్‌లో జరుగుతుండగా వివాహానికి మంత్రి జగదీశ్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, జిల్లా నాయకులు మామిడి అంజయ్య, మండలఅధ్యక్షులు దొంగరి యుగంధర్, మండల యూత్ అధ్యక్షులు అనంతుల శ్రీనివాస్‌గౌడ్, మిర్యాల వెంకటేశ్వర్లు, సర్పంచులు మామిడి వెంకన్న, చెన్ను శ్రీనివాసరెడ్డి, దాసరి శ్రీను, వినయ్, శోభన్‌రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





ఘనంగా శంభులింగేశ్వర పునర్‌ప్రతిష్ఠ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలకేంద్రంలోని శ్రీ శంభులింగేశ్వర ఆలయంలో శనివారం పురోహితుడు శివరామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో శివలింగ పునర్‌ప్రతిష్ఠా కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ఆర్థికసహాయం అందించిన దాతలు గ్రామ సర్పంచ్ తూముల శ్వేత సురేష్‌రావు రూ.30 వేలు,గుంగంటి విజయలక్ష్మి రూ.20 వేలు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు తూముల ఇంద్రసేనారావు రూ.10 వేలు విరాళం అందజేశారు.అదేవిధంగా గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు తూముల శివప్రసాద్, తూముల మోహిత్ లు వారి తండ్రి తూముల జగదీశ్వరరావు జ్ఞాపకార్థంగా సుమారు 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తూముల సురేష్‌రావు, గుండపునేని లక్ష్మణ్‌రావు, పోతుగంటి వెంకటేశ్వర్లు, రామినేని సత్యమయ్య, రంగినేని లక్ష్మీకాంతారావు, రంగినేని విజయ్‌కుమార్, మోహన్‌రావు, పురోహితులు భక్తులు పాల్గొన్నారు.



61వ రోజుకు నిర్వాసితుల దీక్షలు

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

మండలంలోని బిఎం తిమ్మాపురం నిర్వాసితులు చేపట్టిన నిరాహార దీక్షలు శనివారం 61వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా గ్రామ ఎంపీటీసీ ఉడత శారద ఆంజనేయులు యాదవ్ మాట్లాడుతూ 1100 ఎకరాలకు భూమి డబ్బులు ఒకటే సారి రైతులందరికీ అందజేయాలని, ఇండ్లు కట్టుకోవడానికి పది లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రావుల నందు, మహిళలు పాల్గొన్నారు.

నల్లగొండ నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరించాలి

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు వచ్చే నల్లగొండ డిపో నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ కోరారు. శనివారం మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నైట్ హాల్ట్ బస్సును రద్దు చేయడంతో నార్కట్ పల్లి, నల్లగొండకు వెళ్లే ప్రయాణికులతో పాటు బీఫార్మసీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నైట్ హాల్ట్ బస్సు రాత్రి మోత్కూరు బస్టాండ్ కు వచ్చి ఉదయం 6.15 గంటలకు నల్లగొండకు వెళు తుందని, ఈ బస్సు నడిచే సమయంలో మోత్కూరుతో పాటు పరిసర ప్రాంత బీఫార్మసీవిద్యార్థులు సమయానికి నార్కట్ పల్లి కామినేని వైద్య కళాశాలకు వెళ్లేవారని, బస్సును రద్దు చేయడంతో సమయానికి కాలేజీకి వెళ్లలేక క్లాసులు కోల్పోతున్నారని తెలిపారు. వెంటనే నైట్ హాల్ట్ బస్సును పునరుద్ధరించేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. ఆయన వెంట నాయకులు బయ్యాని రాజు, సజ్జనం మనోహర్, నిలిగొండ మత్స్యగిరి ఉన్నారు.



చలో ఢిల్లీని విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

కృష్ణాజలాల్లో తెలంగాణ వాటా కేటాయించాలని విభజన చట్టం హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జనసమితి ఈనెల 30, 31వ తేదీల్లో చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలని తెలంగాణ జన సమితి మండల అధ్యక్షులు కొల్లు కృష్ణారెడ్డి కోరారు.శనివారం మండలంలోని కందగట్ల గ్రామంలో చలోఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి జనసమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్‌గౌడ్, మండల నాయకులు దండంపెల్లి మహేష్‌గౌడ్, తిరుమల్, వెంకట్‌రెడ్డి, రాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల: తెలంగాణ జన సమితి పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 30, 31వ తేదీల్లో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్య క్షుడు సుమన్‌నాయక్ కోరారు.మండలంలోని వాల్యతండాలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లా డారు.ఈసమావేశంలో సాయి, కృష్ణానాయక్, లింగ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సెలవుదినంగా సేవాలాల్ జయంతి

నవతెలంగాణ-చివ్వెంల

సేవలాల్ జయంతి ఫిబ్రవరి 15వ తేదీని రాష్ట్ర ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చీనానాయక్ ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా గిరిజనులు, లంబాడీల ఆరాధ్యదైవం సేవలాల్‌మహారాజ్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలని శనివారం ఒక ప్రకటనలో కోరారు.

పీవైఎల్ మండలమహాసభ కరపత్రం విడుదల

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలంలోని బొప్పారం గ్రామంలో ఫిబ్రవరి 4న నిర్వహించనున్న పీవైఎల్ మండలమహాసభకు సంబంధించిన కరపత్రాన్ని మండలకేంద్రంలో శనివారం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లగొండ నాగయ్య విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో మండలనాయకులు గుండబోయిన రాజు, గడ్డం సందీప్, శ్రీరాములు, దారమల్ల నగేష్, ముత్యాలు, మల్లయ్య, లింగయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

దైవ చింతనతో మానసిక ప్రశాంతత

• ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి



దైవ చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక బావనతో మెలగాలని దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం మండలంలోని బాలాజీ నగర్‌లో శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి, మేడారం గ్రామంలో గల శ్రీ లక్ష్మీనరసింహ్మా స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా జాతర్లకు ముఖ్య అథిదిగా హజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాలాజీ నగర్‌లో పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఎనిమిది సంవత్సరాల తెలంగాణ ప్రభుత్వ పాలనలో ప్రజలు అనేక సంక్షేమ అభివృద్ధి ఫలాలు పొందరన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ వై.వల్లపురెడ్డి, సర్పంచులు ఎం.పార్వతి వెంకన్న, కే. అరుణ ప్రభాకర్ రెడ్డి, కల్లూరి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీలు మెగావత్ బన్సీలాల్‌నాయక్, నక్క రాములు, బీఆర్ఎస్ నాయకులు ఎన్.లచ్చిరెడ్డి, పీ.హనుమారెడ్డి, సంగు నాయక్, తోటకూరి పరమేష్‌యాదవ్, ఎ.నర్సింహ్మా, రవి, బోడ్డుపల్లి మహేందర్, బోడ్డుపల్లి కృష్ణ, ఆలయ పూజారులు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సదస్సుకు చిట్యాల పరిశోధకులు





నవతెలంగాణ-చిట్యాల

ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం, భారతీయ భాషా సంస్థ, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా రాజమండ్రిలో ఫిబ్రవరి రెండు, మూడు, నాలుగవ తేదీలలో నిర్వహిస్తున్న జాతీయ సదస్సుకు చిట్యాల మండలానికి చెందిన పరిశోధకులు డాక్టర్ మండల స్వామి, సాగర్ల సత్తయ్యలకు ఆహ్వానం అందింది. మండలంలోని పిట్టంపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు డాక్టర్ మండల స్వామి నల్లగొండ జిల్లా గ్రామ నామాలు అనే అంశంపై పరిశోధన చేశారు. ఈ సదస్సులో ప్రాచీన గ్రామ నామాలు చారిత్రక సాంస్కృతిక సామాజిక దృక్పథం అనే అంశంపై పత్ర సమర్పణ చేయనున్నారు. అలాగే మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు పాఠ్యపుస్తక రచయిత సాగర్ల సత్తయ్య ఈ సదస్సులో శివ కవులు- చారిత్రక సాంస్కృతిక సామాజిక దృక్పథం అనే అంశంపై పత్ర సమర్పణ చేయనున్నారు. ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ సదస్సుకు మండలానికి చెందిన పరిశోధకులు ఎంపిక కావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

పంట తీసిన తరువాత పత్తి కట్టెలను తొలగించండి

• గులాబి రంగు పురుగును నివారించండి

నవతెలంగాణ-కేతపల్లి



వానకాలం ప్రతి పంట తీసిన తర్వాత ప్రతి కట్టెలని తొలగించి నట్లయితే గులాబీ రంగు పురుగును నివారించవచ్చని కేతపల్లి మండల వ్యవసాయ అధికారి పురుషోత్తం అన్నారు. శనివారం కేతేపల్లి మండలంలోని కేతేపల్లి గ్రామంలో వ్యవసాయశాఖ, బాయిర్ క్రాప్ సైన్స్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు వానాకాలం పత్తి తీసిన తరువాత ప్రత్తి పంట కాలాన్ని పొడగించకుండ సమగ్ర నివారణ చర్యల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి బి.పురుషోత్తం మాట్లాడారు. పత్తి పంట కాలన్ని పొడగించకండి -గులాబి రంగు పురుగును నివరయించాని చెప్పారు. పత్తి పంటపై అనేక విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బేయర్ క్రాప్ సైన్స్ టేరిటరి మేనేజర్ డి.లక్ష్మినారాయణ , వ్యవసాయ విస్తరణ అధికారి బాలరాజు రైతులు రాము, రవి,సైదులు, లక్ష్మణ్, సందీప్ ఫాల్గొన్నారు.

ఘనంగా కాటమయ్య బోనాలు

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండలం వట్టిపల్లి గ్రామంలో శనివారం కాటమయ్య బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు నాగరాజు గౌడ్, మల్లేష్, సత్తయ్య సత్యనారాయణ, రాములు, రవి, నరేష్, గౌడ సంఘం నాయకులు, కులస్తులు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

అంశల స్వామి మృతి బాధాకరం



నవతెలంగాణ-చింతపల్లి

ఫ్లోరోసిస్ ఉద్యమకారుడు అంశాల స్వామి మృతి చెందడం చాలా బాధాకరమని వికలాంగుల జిల్లా అధ్యక్షులు జెల్లా నరసింహగౌడ్ అన్నారు. శనివారం ఆయన మృతి పట్ల సంతాపం తెలిపి శ్రద్ధాంజలి ఘటించారు. గత 20 సంవత్సరాలుగా ఫ్లోరోసిస్ విముక్తికే రాజీలేని పోరాటం చేసి ఫ్లోరోసిస్ మహమ్మారిని తరిమికొట్టే ఉద్యమం చేసి ప్రభుత్వాలు తరపున మర్రిగూడెం మండలం ఫ్లోరోసిస్ లేని మండలంగా చేసిన ఘనత స్వామికి దక్కిందన్నారు. వారి బాటలోనే ఉద్యమంలో ముందుండి వికలాంగులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూసుకుంటామని తెలిపారు. వారి వెంట పులి కంటి యాదగిరి, రాజు , రవి కురుమేటి డాన్ శీను తదితరులున్నారు.

ఎస్పీకి మునుగోడు ఎస్సై సన్మానం

నవతెలంగాణ-మునుగోడు

నల్లగొండ జిల్లా ఎస్పీగా నూతన బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ అపూర్వరావుకు శనివారం మునుగోడు ఎస్సై సతీష్ రెడ్డి శాల్వాతో సన్మానం చేసి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ విధి నిర్వహణలో ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించేందుకు సిబ్బందితో కలిసి ప్రజలకు సేవలు అందించినట్లయితే పోలీసులపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని సూచించినట్లు ఎస్సై తెలిపారు.



రేవంత్‌రెడ్డికి ఆహ్వాన పత్రం

నవతెలంగాణ- ఆలేరు రూరల్

గ్రామపంచాయతీ సర్పంచ్ నిధులు మళ్లింపు, సర్పంచుల హక్కుల సాధన కోసం నిర్వహించే అఖిలపక్ష రౌండ్ టేబుల్ కాన్ఫిడెన్స్‌కు హాజరుకావాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని శనివారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్ ,తెలంగాణ పంచాయతీ రాజ్ చాంబర్స్ చైర్మెన్ సత్యనారాయణ రెడ్డి వారి నివాసంలో కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. అనంతరం వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో ఇటీవల మరణించిన చెప్పాల నరసయ్య కుటుంబానికి గ్రామ సర్పంచ్ చామకూర అమరేందర్ రెడ్డి శనివారం ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మొగులయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు మహేష్ ,రైతు సంఘం ఉపాధ్యక్షుడు చామకూర రవీందర్ రెడ్డి, సిద్ధులు, కుమార్ ,బాబాజీ ,బిక్షపతి, అంజయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ కార్యాలయంలో వాహనం వేలం

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో శనివారం అశోక్ లేలాండ్ వాహనానికి అధికారులు వేలం నిర్వహించారు. ఎక్సైజ్ అధికారులు సీజ్ చేసిన వాహనానికి యాదాద్రి డీపీఈవో కె.నవీన్ కుమార్ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించగా 29 మంది వేలంలో పాల్గొన్నారు. వేలంలో వాహనాన్ని గజ్జెల మహేష్ రూ.2.20 లక్షలకు పాడి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



దళిత ఎంపీపీకి అవమానం

నవతెలంగాణ-మాడుగులపల్లి

అధికారులు ప్రోటోకాల్ పాటించకుండా సమాచారం ఇవ్వకుండా కుక్కడం రోడ్డు శంకుస్థాపన చేయటంపై శనివారం దళిత మహిళ ఎంపీపీ పోకల శ్రీవిద్య రాజు రోడ్డుపై కుర్చొని నిరసన వ్యక్తం చేశారు. తమకు పూర్తి సమాచారం ఇవ్వకుండా పిలిచి అవమానపరిచిన అధికారులపై కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తామని ఎంపీడీవో కార్యాలయంలో పత్రికాముఖంగా తెలియజేశారు.

వెంకన్న మరణం తీరని బాధాకరం

నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని ఊకొండి గ్రామానికి చెందిన కట్టకుంట్ల వెంకన్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తీరని బాధాకరమని అని అదే గ్రామానికి చెందిన లక్ష్మీ నరసింహస్వామి లారీ డ్రైవర్ యూనియన్ సభ్యులు అన్నారు. శనివారం దశదిశకర్మలో వెంకన్న కుటుంబానికి యూనియన్ సభ్యులు పరామర్శించి లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకన్న కుటుంబానికి లారీ డ్రైవర్ యూనియన్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు కట్టకుంట మల్లేష్, గంధం లింగస్వామి, బోయపల్లి రాజు, కట్టకుంట వెంకటేశ్వర్లు, సిద్దగోని రవి, చందపాక రామకృష్ణ , బోయపల్లి మహేష్, జాల శ్రీశైలం, జల సురేష్, బోయపల్లి ఉపేందర్, బోయపల్లి రాకేష్, బోయపల్లి మహేష్, కట్టకుంట లింగస్వామి, కట్టకుంట యాదయ్య, బొడ్డుపెళ్లి సాయిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి విద్యాలయంలో రథసప్తమి వేడుకలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని నెమ్మాని గ్రామంలో గల స్ఫూర్తి విద్యాలయం లో శనివారం తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారిచే రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో టీటీడీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి చతుర్వేదుల సత్యనారాయణ శర్మ పాల్గొని రథసప్తమి విశిష్టతను తెలియజేశారు. విద్యార్థుల చేత సూర్య నమస్కారాలు చేయించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జిల్లా ఇంచార్జ్ సేవల నాయక్యోగా గురువు కరుణాకర్ , పాఠశాల ప్రిన్సిపాల్ వంగాల శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్స్ నర్సింహ, వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శివాలయ నిర్మాణానికి 6.50 కోట్లు విడుదల

నవతెలంగాణ -కేతపల్లి



కేతపల్లి మండలంలోని ఇనుపాముల గ్రామంలోని శ్రీ పచ్చల పార్వతి సోమేశ్వర స్వామి దేవాలయం పునర్ నిర్మాణానికి, అభివృద్ధికి ప్రభుత్వం 6.50 కోట్లు విడుదల చేసిందని శివాలయ చైర్మన్ కానుగు యాదగిరి చెప్పారు. కేతపల్లి లో శనివారం విలేకరులతో మాట్లాడారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పురాతన కాకతీయుల కాలం నాటి శివాలయం తొలగింపబడింది. ఈ శివాలయం నిర్మాణానికి ఇటీవల నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య స్థల పరిశీలన చేసి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రత్యేక కృషి వల్ల ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని చెప్పారు. ప్రస్తుతం శివాలయాన్ని 65 నెంబర్ జాతీయ రహదారి వెంట ఉన్న మల్లన్న గుట్టపై సకల సౌకర్యాలతో నిర్మించనున్నామని తెలిపారు. ఆలయ అభివృద్ధికి 5 కోట్లు, జాతీయ రహదారి నుండి శివాలయానికి రహదారి నిర్మాణానికి 1.50 కోట్లు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని చెప్పారు. నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కు శివాలయ కమిటీ, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ- రాజాపేట

మండలంలోని పారుపల్లి గ్రామంలో గౌర నర్సమ్మ , కందుకూరి ఇస్తారి లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాలకు కాంగ్రెస్ ఆలేరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ 50 కిలోల చొప్పన రెండు కుటుంబాలకు బియ్యం పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు బాల మల్లేశం, జూకంటి వీరయ్య ,భూపతి యాదగిరి, బొమ్మగాని నరసింహులు, కాలెనరసింహులు, గడ్డం కపిల్ పాల్గొన్నారు.

అత్యుత్తమ ప్రతిభ పాఠవాలను చాటిన మహోన్నతుడు రామానుజన్

- జాతీయ సెమినార్లో వక్తలు

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్



చిన్న వయసులోనే గణిత శాస్త్రంలో అత్యుత్తమ ప్రతిభ పాటవాలను చాటిన మహోన్నతుడు డాక్టర్ రామానుజన్ అని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆచార్య సత్యనారాయణ, డాక్టర్ శ్రీనివాస్ అన్నారు.

గణితశాస్త్రంలో అత్యున్నతమైన ప్రతిభా పాటవాలను చాటి భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ నలుమూలల చాటిన ప్రభావశీలి రామానుజన్ అని కీర్తించారు.అత్యంత పేదరికం నుండి గణిత శాస్త్రం పై మక్కువతో ఎనలేని పరిశోధనలు చేసి ఎన్నో సిద్ధాంతాలను ప్రతిపాదించి గణిత శాస్త్ర అభివృద్ధికి కృషి చేశారని కీర్తించారు. వారి విశేషమైన కృషి కారణంగా నేడు అనేక రంగాలలో వారి సిద్ధాంతాలను ఉపయోగించి సమాజాన్ని ముందుకు నడుపుతున్న విషయాన్ని విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్థి మక్కువతో అభ్యసించి మున్ముందు మరిన్ని పరిశోధనలతో గణిత శాస్త్ర అభివృద్ధికి దోహదపడాలని సూచించారు. 2012 నుండి అధికారికంగా రామానుజన్ జన్మదిన జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. వారి ప్రేరణగా విద్యార్థులు మరియు గణిత శాస్త్ర శాఖలు ముందుకు సాగాలని సూచించారు. అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆచార్యులు డాక్టర్ డి శ్రీనివాస్ రామానుజన్ నంబర్ థియరీ, క్రిప్టాలజీ సిద్ధాంతాలను విద్యార్థులకు వివరించారు. వారి సిద్ధాంతాలను నేడు సాంకేతిక విప్లవంలో గోప్యతకు, త్వరితగతిన సమాచారాన్ని చేరవేయడంలో ఆల్గోరిథమ్స్, సైనిక సమాచారాన్ని గోప్యంగా నిక్షిప్తం చేసి అందించడంలో ఎంతగానో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు.

జాతీయ సెమినార్ కోఆర్డినేటర్ డి డాక్టర్ డి హైమావతి మాట్లాడుతూ గణిత శాస్త్ర అభివృద్ధిలో రామానుజన్ పాత్ర మరువలేని దని కీర్తించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన వకృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఆర్ఎస్ అన్నపూర్ణ బుట్టి అధ్యక్షతన జరిగిన సమావేశంలో, అధ్యాపకులు డాక్టర్ ఉపేందర్ రెడ్డి, డాక్టర్ పి మద్దిలేటి, డాక్టర్ ఏ శ్రీనివాస్, డాక్టర్ ఎన్ కిరణ్ కుమార్, పీహెచ్డీ స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన రైతు మృతి

నవతెలంగాణ -రామన్నపేట



ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన రైతు మృతిచెందిన సంఘటన మండలంలోని నిదాన పల్లి గ్రామానికి చెందిన సల్ల యాదయ్య (60) ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గ్రామంలో జరిగింది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం యాదయ్య గ్రామంలో తనకున్న రెండు ఎకరాల భూమి తో పాటు మరో నాలుగు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత మూడు సంవత్సరాలుగా పెట్టుబడి నష్టాన్ని చవిచూస్తున్న యాదయ్య ఈసారి కూడా వరి సాగు చేపట్టారు. వాతావరణం మార్పుల వల్ల మరి ఇతర కారణాలవల్ల వరి రేపుగా పెరగక పోవడంతోపాటు తెగుళ్ల చుట్టుముట్టడంతో పెట్టిన పెట్టుబడులు వస్తాయో రావో నని చేసిన అప్పులు ఎలా తీరుతాయో అంటూ ఆందోళనకు గురైన యాదయ్య శుక్రవారం సాయంత్రం వరి చేనుకు వాడే క్రిమిసంహారక మందును సేవించి కౌలుకు తీసుకున్న పొలం వద్దే ఆత్మహత్యకు పాలుపడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి ఆయనను వుటాహుటిన రామన్నపేట ప్రభుత్వాసుపత్రికి అనంతరం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం యాదయ్య మృతి చెందారు. మృతుని కుమారుడు సల్ల అశోక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై ఎం లక్ష్మయ్య తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరిన ఎంపీటీసీ సుధీర్ బాబు

నవతెలంగాణ -రామన్నపేట



మండలంలోని జనంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ వేమవరం సుదీర్ బాబు శనివారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సుధీర్ బాబుకు ఆయన అనుచరులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మందడి ఉదయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, ఎంపీపీ జ్యోతి, గ్రామ సర్పంచ్ రేఖ యాదయ్య, వివిధ గ్రామాల సర్పంచులు ఎడ్ల మహేందర్ రెడ్డి, గుత్త నరసింహారెడ్డి, ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఎస్ఎఫ్ఐ మాజీ డివిజన్ అధ్యక్షుడు మృతి బాధాకరం

నవతెలంగాణ-చివ్వెంల

మండలపరిధిలోని గుడితండాకు చెందిన ఎస్ఎఫ్ఐ మాజీ డివిజన్ అధ్యక్షుడు ధరావత్ నాగునాయక్



చిన్న వయస్సులోనే శనివారం అనారోగ్యంతో మరణించడం చాలా బాధాకరమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు అన్నారు.మండలంలోని గుడితండాలో నాగునాయక్ పార్థివదేహంపై పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగునాయక్ పేద గిరిజన కుటుంబంలో పుట్టి ఎస్ఎఫ్ఐ సంఘంలో చేరి విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించారని పేర్కొన్నారు.చివ్వెంల మండలంలోని మారుమూల ప్రాంతం నుండి ఎస్ఎఫ్ఐ నాయకుడిగా ఎదిగి అనేకమంది గిరిజనులను ఉద్యమంలోకి తీసుకువచ్చి తోడ్పాటు అందించారని తెలిపారు. నాగునాయక్ పోరాటపటిమ, నీతి, నిజాయితీ యువకులందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. నాగు నాయక్ మృతి పట్ల సిపిఎం జిల్లా కమిటీ పక్షాన సంతాపం తెలిపి వారి కుటుంబానికి సానుభూతి ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, గుడితండా సర్పంచ్ వీరన్న, సీఐటీయూ నాయకులు దశరథ,గిరిజన నాయకులు రమేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



కమ్యూనిస్టులు త్యాగశీలులు

నవతెలంగాణ -రామన్నపేట

కమ్యూనిస్టులు త్యాగశీలులను వారి యొక్క వ్యక్తిగత రాజకీయ జీవితం నీకు సమాజానికి స్ఫూర్తిదాయకమని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ అన్నారు. శనివారం మండలంలోని నిదాన్ పల్లి గ్రామంలో సిపిఐ నాయకులు మందడి మల్లారెడ్డి 21వ వర్ధంతి సందర్భంగా గ్రామంలో మల్లారెడ్డి స్థూపాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఊట్కూరి నర్సింహ్మా జెండావిష్కరణ చేసి మాట్లాడుతూ మల్లారెడ్డి సిపిఐ పార్టీ కి చేసిన సేవలు మరువలేవని, రామన్నపేట నియోజకవర్గంలో గుర్రం యాదగిరి రెడ్డి, ఖాజామొహినిద్దిన్, బాలగోని మల్లయ్య లతో మల్లారెడ్డి కలసి పని చేసారని, వారి జీవితం ఆదర్శప్రాయమని అన్నారు.. కమ్యూనిస్టుల త్యాగాల పునాదుల మీదనే కమ్యూనిజం నిలబడుతుందని, దానికి వీరే నిదర్శనమని అన్నారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, సిపిఐ సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, భగవంత, గంగాపురం వెంకటయ్య, రచ్చ యాదగిరి, కూనూరు లక్ష్మీనర్సింహ్మా కొండ వీరస్వామి, కొండ బీమయ్య, శివరాత్రి సమ్మయ్య, రామచంద్రం, ఊట్కూరు కృష్ణ, తెల్ల ప్రసాద్, ఐలాపురం నర్సింహ్మా, ఎర్ర బిక్షపతి, పెండెం రవీందర్, ఏనూతుల రమేష్, తొర్ర పాండరి,పల్లె మల్లేష్, మల్లారెడ్డి కుటుంబ సభ్యులు మందడి యాదమ్మ, మందడి కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆహార కల్తీకి పాల్పడితే కఠినచర్యలు

నవతెలంగాణ-కోదాడరూరల్

ఆహార కల్తీకి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆహార భద్రత , పర్యవేక్షణ అధికారి డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి,ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కృష్ణమూర్తి హెచ్చరించారు. శనివారం పట్టణపరిధిలోని ఆహార విక్రయ కేంద్రాలలో ఆహార తనిఖీ అధికారులు తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆహార కల్తీ లేకుండా చూసుకోవాలని, మోతాదుకు మించి రసాయనాలు వాడవద్దని హెచ్చరించారు.అనంతరం పలు హోటళ్లలో ఆహార నమూనాలు తీసుకున్నారు.హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు ఆహార నమూనాలు పంపించి వాటి రిపోర్టుల ఆధారంగా చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు.అపరిశుభ్రత వాతావరణంలో కేకులు తయారు చేయడం లాంటివి చేయవద్దని హెచ్చరించారు.బిర్యానీలో రంగులు వాడవద్దన్నారు.ఫై కొరకు వాడే నూనెలు రెండు మూడు రోజులపాటు వాడడం వల్ల క్యాన్సర్ కారక రసాయనాలు మనుషుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉందన్నారు. రెండు నుంచి మూడు సార్ల కంటే ఎక్కువగా మరగపెట్టిన నూనె ప్రమాదకరమన్నారు.మనుషుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపెట్టే కల్తీ మీ దృష్టికి వస్తే మాకు తెలియజేయాలని కోరారు.నాణ్యత లేని ఆహార పదార్థాలు విక్రయించిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.వారి వెంట లతీఫ్, తదితరులు ఉన్నారు.

అలుపెరుగని పోరాట యోధుడు అంశాల స్వామి

●ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-మర్రిగూడ

అలుపెరుగని పోరాట యోధుడు అంశాల స్వామి అని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి తన ట్రై సైకిల్‌పై ప్రమాదవశాత్తు జారిపడి తలకు తీవ్ర గాయాలు కావడంతో శనివారం ఉదయం అంశాల స్వామి(32) మృతి చెందారు. స్వామి మరణ వార్త తెలుసుకున్న ఆయన వారి స్వగ్రామమైన మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామానికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన స్వామి కుటుంబ సభ్యులకు తక్షణ సహాయం కింద రూ.50వేల ఆర్థిక సాయం అందజేసి, కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనంతరం స్వామి పాడెను స్వయంగా మోస్తూ దహన సంస్కారాల కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌సీసీ చైర్మెన్ వాసుదేవరెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్నాటి విద్యాసాగర్, ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, మాల మార్కెట్ కమిటీ చైర్మెన్ దంటు జగదీశ్వర్, ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కంచుకట్ల సుభాష్, శివన్నగూడ సర్పంచ్ సబిత యాదగిరిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, సీపీఐ మండల కార్యదర్శి ఈదుల బిక్షంరెడ్డి, పలు పార్టీల జిల్లా, మండల నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



నాంపల్లి : ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి ఉద్యమ నాయకుడు అంశాల స్వామి ఆకస్మిక మృతి పట్ల ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. శనివారం స్వామి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



ప్రతి ఒక్కరు శ్రీ చెన్నకేశవ స్వామి అనుగ్రహం పొందాలి

నవతెలంగాణ-చింతపల్లి

ప్రతి ఒక్కరు చెన్నకేశవ స్వామి అనుగ్రహం పొందాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలోని సమైక్య నగర్ కాలనీలో చెన్నకేశవ స్వామి దేవాలయంలో రథ సప్తమి బ్రహ్మోత్సవాల్లో సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఆలయ బ్రహ్మోత్సవాల్ల సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులకు రూ. పది వేలు అందజేశారు. అనంతరం కంకణాల వెంకట్ రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మ కర్త జక్కుల సత్యనారాయణ, అన్నదాత,బొజ్జ శ్రీనివాస్‌రెడ్డి, కురుమేట్ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, కేశగోని రవీందర్‌గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు అండే కార్ అశోక్, కూన యాదమ్మ, కూన రాములు, కూన యదయ్య, కూన వెంకటయ్య, కూన మహేందర్, కూన యదయ్య, కూన వెంకటయ్య, కూన కృష్ణయ్య, జక్కుల మహేష్, కూన రాములు,కూన పరమేష్, కూన నర్సింహ్మా, జక్కుల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-మాడుగులపల్లి

కుక్కడం గ్రామం నుంచి పాములపహాడ్ గ్రామం వయా గంద్రవానిగూడెం, తోపుచర్ల, బొమ్మకల్, భీమనపల్లి, కల్వలపాలెం వరకు 19 కిలోమీటర్ల మేర బిటీ రెన్యువల్ రోడ్డు నిర్మాణ పనులను శనివారం మండల ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోడ్డును మండల ప్రజల విజ్ఞప్తి మేరకు గౌరవ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు ఎప్పుడో మంజూరు చేయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ డిఈ బషీర్ బేగ్, ఏఈ దినేష్ రెడ్డి, జిల్లా పరిషత్ కో-ఆప్షన్ మెంబర్ ఎండి మోషన్ అలీ, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, సర్పంచ్ లు అలుగుబెల్లి గోవింద రెడ్డి, యాతం లక్ష్మి నరేందర్‌రెడ్డి, చిత్తలూరి శ్రీనివాస రెడ్డి, ఉప సర్పంచ్ నాగలక్ష్మి నాగరాజు, గడ్డమీది సైదులు, మేకల లింగమ్మ నాగయ్య, వెంకట్ రెడ్డి నాయకులు జలంధర్, కర్ర శ్రీనివాస రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, చింతకుంట్ల వెంకట్ రెడ్డి, పోరెడ్డి గూడెం బిఆర్ఎస్ నాయకులు మాదిరెడ్డి వెంకటరెడ్డి, నూకపంగ సోమయ్య, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



గీతా విద్యాలయంలో స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-చండూర్

స్థానిక పాఠశాల గీతా విద్యాలయంలో శనివారం స్వపరి పాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా వారి బాధ్యతలు చక్కగా నిర్వహించారు. ప్రిన్సిపల్‌గా ఎం.హారిక కరస్పాండెంట్‌గా బి. హాసిని, సీఎంగా. ఎం నాగరాజు, ఐటీ మంత్రిగా కే. రేణుక, విద్యాశాఖ మంత్రిగా ఏ.అనూష, మాజీ ఎమ్మెల్యేగా ఎండి. సాజిత్, మున్సిపల్ చైర్మన్గా ఎస్.సాయి, చరణ్ ఎంపీపీలుగా ఎంపీడీవోలుగా, ఎంఈవోలుగా అధికార ప్రతిపక్ష నాయకులుగా వారి వారి స్థాయికి తగినట్లుగా వారి పాత్రలను పోషించారు. విద్యార్థులు రాజకీయ నాయకులుగా వాద ప్రతివాదాలతో సభాస్థలిని ఒక మాదిరి అసెంబ్లీగా తలపింప చేశారు. ఒక్కరోజు ఉపాధ్యాయులు తమ అనుభవాల వేదికపై పంచుకున్నారు. రెగ్యులర్ టీచర్స్ తమ జీవితానుభవాలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ పోలోజు నరసింహ చారి విద్యార్థులతో ముచ్చటించి తమ బాల్య జీవితాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పోలోజు కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు చిరంజీవి, విద్యార్థులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు స్నాక్స్ అందజేస్తాం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ సాయంత్రం స్టడీ అవర్లో స్నాక్స్‌ను ఏర్పాటు చేసే బాధ్యత తనదేనని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు అన్నారు. శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంద సత్యనారాయణ విద్యార్థులకు స్నాక్స్ ఏర్పాటు విషయంలో ఎంపీపీ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే వారు స్పందిస్తూ గతంలో మాదిరిగానే విద్యార్థులకు ఈనెల 30వ తేదీ నుంచి సాయంత్రం స్టడీ అవర్‌లో తప్పనిసరిగా విద్యార్థులందరికీ కూడా స్నాక్స్ అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అభినందనలు తెలిపారు.

జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ-మునుగోడు



మండలంలోని పలివెల గ్రామంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను శనివారం ఆ గ్రామ ఎంపీటీసీ చెరుకు కృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయన్నారు. గ్రామీణ స్థాయి క్రీడలే రాష్ట్రస్థాయి క్రీడలకు పునాది అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడి హుస్సేన్ , శ్యామ్ సుందర్ రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ పూల వెంకటేశం,పూల శ్రీనివాస్ ,ఆర్గనైజర్స్ మార్త నవీన్, బత్తుల సతీష్, భాస్కర్, నాతి స్వామి, బత్తల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

గుర్తించినట్లైతే పోలీసులకు తెలుపగలరు

నవతెలంగాణ-వేములపల్లి



ఫోటోలో ఉన్న వ్యక్తినీ గుర్తించినట్లయితే పోలీసులకు తెలుపాలని శనివారం ఎస్ఐ శ్రీను అన్నారు. అక్టోబర్ 12, 2022న గరిడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న జాన్ పహాడ్ మేజర్ కలువలో వ్యక్తి కొట్టుకొని రావడం జరిగిందన్నారు. వ్యక్తిడబ్బాల షార్ట్ ధరించి ఉన్నాడని, కుడి చేతి పైన ఆంజనేయస్వామి పచ్చబొట్టు ఉన్నదన్నారు. ఇట్టి వ్యక్తిని ఎవరైనా గుర్తించినట్లయితే 9440700072, 9440795697నంబర్లకు తెలుపాలనికోరారు.

ఈనెల 30న అనాధల హరిగోస మహాదీక్ష

నవతెలంగాణ-నల్లగొండ



ఈనెల 30న అనాధల హరిగోస మహాదీక్షను జయప్రదం చేయాలని ఎమ్మెస్పీ నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జి బకరం శ్రీనివాస్ మాదిగ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయడంతో పాటు వారు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు ప్రభుత్వం త్వరగా పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అనాధలకు అండగా ప్రభుత్వమే ఉంటుందని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలను వెంటనే నేరవేర్చాలన్నారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఈనెల 30న హైదరాబాదులో ఇంద్ర పార్క్ వద్ద నిర్వహిస్తున్న అనాధల హరిగోస మహాదీక్ష విజయవంతం చేయాలని, జిల్లాలో ఉన్న అనాధలు నలుమూలల నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నల్లగొండ కనగల్ ఎంఎస్పీ మండల ఇన్చార్జిలు బొజ్జ దేవయ్య, దుబ్బ సత్యనారాయణ, పట్టణ కన్వీనర్ మాసారం వెంకన్న, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కురుపాటి కమలమ్మ, బొజ్జ నాగరాజు, బిపంగి యాదయ్య, గణేష్, బకరం లింగస్వామి, బీపంగి సైదులు, శ్రీను, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.



పెద్దగట్టు జాతరపై ప్రత్యేక పాట ఆవిష్కరణ

నవతెలంగాణ-కట్టంగూర్

రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన పెద్దగట్టు లింగమంతుల జాతర పై కట్టంగూరుకు చెందిన యువ కళాకారుడు బొడ్డుపల్లి మహేష్ రూపొందించిన లింగమంతుల జాతర వీడియో పాటను స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ కళాకారులకు తన వంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు జాతరపై ప్రత్యేక వీడియోపాటను చిత్రీకరించిన మహేష్ ను ఆయన అభినందించారు. కార్యక్రమంలో జెడ్పిటిసి తరాల బలరాములు, పిఏసిఎస్ చైర్మన్ నూక సైదులు ,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఊటుకూరు ఏడుకొండలు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ్మా, పామనగుండ్ల సర్పంచ్ వడ్డే సైదిరెడ్డి, వెంకన్న, కళ్యాణ్ ఉన్నారు.